తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 298 | శుక్రవారం | 28 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in




# ముగ్గురు పిల్లలు ఉన్నా.. పోటీకి అర్హతే..?

గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సైతం ప్రతిపాదనలు..?

- ముగ్గురు పిల్లు ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేయటానికి అవకాశం..?
- పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి..?
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు..?
- గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు..

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మెదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చూట గూమి కూడినా ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేసేందుకు పలువురు ఆశావాహులు సిద్ధమయ్యారు. నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని వారు ఎదురు చూస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారం కూడా మొదలు పెట్టారు. కొన్ని గ్రామాల్లో అయితే ప్రత్యేక మేనిఫెస్టోలు, సర్పంచ్ పదవి వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న వారు పల్లెల్లోనే మకాం వేసి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో మంచి, చెడులతో సంబంధం లేకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు.అయితే ప్రస్తుతం ముగ్గురు పిల్లు ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేయటానికి అవకాశం లేదు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం.. 1995 తర్వాత ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఈ నిబంధన చాలా మంది ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. సర్పంచ్, ఎంఎటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న నాయకులకు ఇబ్బందిగా మారుతోంది. ఈ నేపథ్యంలో ముగ్గురు పిల్లలు ఉన్నా.. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించడంపై తెలంగాణ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సైతం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. ఈ నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అసెంబ్లీలో వెల్లడించారు. శాసనమండలిలో మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించారు. గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రణాళిక కోసమే గ్రామాలను విలీనం చేస్తున్నామని చెప్పారు. ప్రజల అభిప్రాయం మేరకు కలెక్టర్లు పంపించిన ప్రతిపాదనల ఆధారంగా గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మారుస్తున్నామని సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం గురించి కూడా ఆమె మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా వేరే పథకం అమలు చేస్తామని చెప్పారు. దీనిపై ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు. కాగా, తెలంగాణలో మొత్తం 540 మండలాల్లోని 12, 966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 1,14,620 వార్డులకు.. ■ మిగతా 4లో..



# డీలిమిటేషన్ వల్ల సౌత్‌కు అన్యాయం..

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**
రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ విధానంపై నిర్ణయం తీసుకుంటోందంటూ దక్షిణాది రాష్ట్రాలు తొలినుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నాయి. మొదట ఈ అంశంపై తమిళనాడు సీఎం స్టాలిన్ పోరాటం మొదలుపెట్టారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి కూడా డీలిమిటేషన్ ప్రక్రియను ఖండిస్తూ శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్ అమల్లోకి వస్తే ప్రజలకు కలిగే నష్టాలను అసెంబ్లీ వేదికగా ఇలా వెల్లడించారు.డీలిమిటేషన్ విధానంపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ, డీలిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోకపోవడాన్ని తెలంగాణ అసెంబ్లీ తీవ్రంగా ఖండిస్తోంది. డీలిమిటేషన్ అనేది సౌత్‌కు లిమిటేషన్‌గా మారే ప్రమాదం ఉంది. 1971 నుంచి జనాభా నియంత్రణ విధానాలను దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేశాయి.కానీ ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ జరగలేదు. 2026లో జనాభా లెక్కలు చేపట్టి నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలనుకోవడం కరెక్ట్ కాదు. దీనివల్ల జనాభా తగ్గించిన రాష్ట్రాలు నష్టపోకూడదు. డీలిమిటేషన్ వల్ల ఆర్థిక ప్రయోజనాలతోపాటు ఉద్యోగ, ఉపాధి అంశంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగేలా ఉంది. లోక్‌సభ సీట్లను కేంద్రం పునర్విభజన చేస్తే దక్షిణాది ప్రమేయం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని అన్నారు. 2026 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన చేయవద్దని.. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో పాటుగా తెలంగాణాలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలని.. జనాభాకు అనుగుణంగా ఎస్సీ.. ■ మిగతా 4లో..



# తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే..

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**
ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి బూతుపితగానే మిగిలిపోతారు అని కేటీఆర్ విమర్శిం చారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్టు విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. ఏడాదిలో ఆరు గ్యారెంటీలు, తులం బంగారం, రుణమాఫీ, రైతుబంధు ఇచ్చారా..? అప్పుల్లో, అబద్దాల్లో, క్రైమ్ రేట్‌లో, నేతన్నలు, అన్నదాతల ఆత్మహత్యల్లో తెలంగాణ రైజింగ్ అని కేటీఆర్ పేర్కొన్నారు.



# తెలంగాణలో.. దంచికొడుతున్న ఎండలు..

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**
తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# రూ.30వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విద్యుత్ ఏవో

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



విద్యుత్ లైన్ మార్పిడి కోసం బాధితుడి నుంచి లంచం తీసుకున్న విద్యుత్ శాఖ ఏవోను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని జీడిమెట్ల డివిజన్‌లో ఏవోగా పనిచేస్తున్న ఎస్. సురేందర్ రెడ్డి గురువారం మధ్యాహ్నం తన కార్యాలయంలో బాధితుడి నుంచి రూ. 30వేలు తీసుకుంటు ఒడగా పట్టుబడ్డారు.తన ఇంటిపై నుంచి వెళ్తున్న 11 కేవీ లైన్ కేబుళ్లను తొలగించాలని బాధితుడు ఏవోని సంప్రదించగా అందు కు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి ఏవోని పట్టుకుని కేసు నమోదు చేశారు. అనంతరం అతడిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోని ఎవరైనా లంచం డిమాండ్ చేసేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని ఏసీబీ ఉన్నతాధికారులు ప్రజలకు సూచించారు.

# ఎంపీ వద్దిరాజు ప్రసంగానికి.. మంత్రి నిర్మలా సీతారామన్ స్పందన



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రసంగానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు.ఎంపీ రవిచంద్ర బుధవారం రాజ్యసభలో బడ్జెట్ పై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుల లక్ష రూపాయల రుణాలను ఏక మొత్తంలో మాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు. ఈ సందర్భంగా సభలో ఉన్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ,కేసీఆర్ పాలనలో రైతులు,వ్యవసాయ రంగానికి మేలు జరిగిన మాట నిజమేనన్నారు.అయితే, కాంగ్రెస్ 2008,2009 సంవత్సరాలలో రైతు రుణ మాఫీ గురించి హామీలిచ్చి తీరా అధికారంలోకి వచ్చాక నెరవేర్చలేదన్నారు. అదేవిధంగా 2023లో కాంగ్రెస్ 2లక్షల రుణ మాఫీ అంటూ ఊదరగొట్టి ఎన్నికలలో లబ్ధి పొందిందని విమర్శించారు. అరకొరగా,కొద్ది మందికి మాత్రమే రుణాలు మాఫీ అయ్యాయని,చాలా వరకు కాగితాలకే పరిమితం కావడం జరిగిందన్నారు. దీంతో, రైతులు బ్యాంకుల నుంచి తిరిగి రుణాలు పొందలేని పరిస్థితులు నెలకొన్నాయని, తమ ప్రభుత్వం మాత్రం ఏటా 6వేల చొప్పున నేరుగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నదని నిర్మలా సీతారామన్ చెప్పారు.

## పొన్నంతో సత్తుపల్లి ఎమ్మెల్యే భేటీ

**సత్తుపల్లి, ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు :**
సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు. ■ మిగతా 4లో..



# ఆర్టీసీ ఉద్యోగులకు కలెక్టర్ చేతుల మీదుగా వాటర్ బాటిల్స్ పంపిణీ

- అద్భుతంగా ప్రయాణ సేవలు అందిస్తున్న ఆర్టీసీ కార్మికులకు అభినందనలు
- ఆర్టీసీ కార్మికులను ఆదుకోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది
- జిల్లా కలెక్టర్ ముజుమ్మిల్ ఖాన్



**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:** అత్యంత శ్రమతో కూడిన ఉద్యోగంలో జిల్లా ప్రజలకు ప్రయాణ సేవలందిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులందరికీ జిల్లా ప్రజల తరపున, అధికారుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుమ్మిల్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం ఖమ్మం డిపో గ్యారేజీ ఆవరణలో డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఖమ్మం రీజనల్ డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య జిల్లా కలెక్టర్ కి పుష్పగుచ్ఛం అందించి ఆర్టీసీ కార్మికుల అందరి తరపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్టీసీ ఉద్యోగులకు చల్లటి నీళ్లు త్రాగేందుకు వీలుగా మిల్టన్ వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను కలుసుకొని వారి అవసరాలు తీర్చేందుకు చేస్తున్న మొదటి ప్రయత్నంగా డిపోకు రావడం జరిగిందని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులుగా కండక్టర్లు, డ్రైవర్లు తమ వృత్తిలో పడే శ్రమ తమకు తెలుసు అన్నారు.జిల్లాలోని అందరు ఉద్యోగుల మాదిరిగానే ఆర్టీసీ ఉద్యోగులను కూడా చూస్తామని పేర్కొన్నారు.గత పది సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికుల శ్రమను చాలా దగ్గరగా చూసే అవకాశం కలిగిందన్నారు. ఆర్టీసీ ఉద్యోగం అంటే సులభమైనది ఏమీ కాదని హడావుడితో కూడి బస్సు లోపల అత్యధిక ఉష్ణోగ్రతల మధ్య బాధ్యత తో చేసే ఉద్యోగం అన్నారు.ఆర్టీసీ ఉద్యోగులు శ్రమ చేస్తున్నందువల్లనే విద్యార్థులు చక్కగా చదువుకుంటున్నారని, ఉద్యోగులు, వ్యాపారులు వారి పనులు వాళ్ళు చేసుకుంటు న్నారు అని పేర్కొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులను ఆదు కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని,ఆర్టీసీ డిపార్ట్మెంట్ పరంగా అయి నా,వ్యక్తిగతంగా పిల్లల చదువుల విషయమై_నా ఎప్పుడైనా తమను సంప్రదించవచ్చని తెలుపడంతో ఆర్టీసీ కార్మికులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.ఆర్టీసీ ఉద్యోగులు చేసే శ్రమ బయట వాళ్ళు ఎవరూ గమనించినా, గమనించకపోయినా మీరు చేసే అద్భుతమైన శ్రమ వల్లనే జిల్లా ప్రజలు సుఖంగా వారి ప్రయాణాలు చేసు కుంటున్నారని, ఉద్యోగులందరూ ఆఫీసులకు వస్తున్నారని అందువల్ల జిల్లా ప్రజలందరి తరపున ఆర్టీసీ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మీకే సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలని కలెక్టర్ కోరడంతో తమకు పెన్షన్ సౌకర్యం లేదని అందువల్ల రేషన్ కార్డులు ఇప్పించాలని, అదేవిధంగా ఖమ్మం కొత్త బస్ స్టేషన్ వద్ద రోడ్డుపై ప్రయాణం ప్రమాదంగా ఉందని దాని నివారణకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ కార్మికులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని కలెక్టర్ని ఆర్టీసీ కార్మికులు కోరడం జరిగింది. స్పంది ంచిన కలెక్టర్ జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని మీ సమస్యలు వ్రాతపూర్వకంగా తెలియజేయమని సూచించారు. ఆర్టీసీ డిపోకు వచ్చి కార్మికులందరికీ మంచినీళ్లు వెంట ఉంచుకునేందుకు మిల్టన్ కంపెనీ వాటర్ బాటిల్స్ అందించి,ఆర్టీసీ కార్మికుల శ్రమను అభినందించిన జిల్లా కలెక్టర్‌కి ఆర్టీసీ ఉద్యోగులందరూ హర్షధ్వానాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఖమ్మం రీజనల్ డిప్యూటీ ఆర్ఎం వి.మల్లయ్య డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య అసిస్టెంట్ మేనేజర్ (మెయింటెనెన్స్) ప్రవీణ్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) వీరన్న, ఫైనాన్స్ సూపరింటెండెంట్ రామచంద్రుడు, డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బి.భాస్కర్ సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఉద్యో గులు ముత్తయ్య, రమేష్, శ్రీనివాసరావు, యమున,లలిత,జరీనా,రవి పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని యధా స్థానంలో ఉంచాలి

- మండల కన్వీనర్ మందరాజు



**భీమదేవరపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ మంద రాజు మాట్లాడుతూ ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు కొనసాగుతున్న నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా అధికారులు మొదట చేసిన సర్వే ఆధారంగా కాకుండా అధికారులు అత్యుత్సాహంతో ముల్కనూర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ విషయంలో అధికారులు అత్యుత్సాహంతో ఒక అస్పష్టమైన నిర్ణయాలతో దళిత బహుజన ప్రజల మనో భావాలు దెబ్బతినేలా గందరగోళ పరిస్థితులు కల్పిస్తున్నారు. రెండు దశాబ్దాలకుపైగా దళిత బహుజన ప్రజాస్వామ్యవాదులకు భారత రాజ్యాంగ ధర్మాన్ని నిర్దేశం చేస్తూ మార్గదర్శకత్వం చేస్తూ స్ఫూర్తి నింపుతున్న మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని యధా స్థానాన్ని ఉంచుతూ ఆ ప్రదేశాన్ని జంక్షన్‌గా మార్చి సుందరీకరణ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని ఈ సందర్భంగా మంద రాజు అన్నారు.

## జవహర్ నవోదయ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో శ్రీ గ్లోబల్ హై స్కూల్ నాగులంచ విద్యార్థి ప్రభంజనం



- విద్యార్థిని అభినందించిన శ్రీ గ్లోబల్ హై స్కూల్ కరస్పాండెంట్ ఈ దివాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఇటీవల విడుదలైన ఖమ్మం, పాలేరు జోహార్ నవోదయ విద్యాలయంలో జరిగినటువంటి ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో చింతకాని మండలానికి అనంతసాగర్ గ్రామం చెందిన ధూమాల నిశాంత్ తండ్రి మధుసూదన్ రావు అనే విద్యార్థి ఖమ్మం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం జరిగింది. ఒక గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచలో చదువుతూ నవోదయ విద్యాలయంలో సీటు కోసం ప్రిపేర్ అవుతూ ఖమ్మం, పాలేరులో ఉన్నటువంటి విద్యాలయంలో సీటును సాధించడం జరిగింది. ఖమ్మం జిల్లా స్థాయిలో 3వ ర్యాంకును (72/80) హాల్ టికెట్ నెంబర్.3596800 ఈ విద్యార్థి సాధించడం జరిగింది. శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచ కరస్పాండెంట్ అయినటువంటి ఈ. దివాకర్ రెడ్డి మాట్లాడుతూ బాగా చదువుకుంటే ఉన్నత శిఖరాలను అవరోధించగలరని దానికి నిదర్శనమే ఈ దుమాల నిశాంత్ అని ప్రశంసించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ అయినటువంటి వాహిని మేడం, సుధాకర్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ రామారావు వైస్ ప్రిన్సిపల్ తిరుపతిరావు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని దుమాల నిశాంత్‌ని అభినందించారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి



**మెదక్ బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :** అనుమానాస్పదస్థితిలో ఓ మహిళా మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మండల కేంద్రమైన టేక్మాల్‌లో గురువారం చోటు చేసుకుంది వివరాల్లోకెళ్లే ఈవిధంగా ఉన్నాయి. టేక్మాల్ గ్రామానికి చెందిన చింత పోచమ్మ (40) అనే మహిళ బుధవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో కల్లు తాగటానికి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి బయలుదేరిందని, రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో నేను నాతోటి వాళ్లతో క్రీసి వెతుకుతుండగా రాత్రి8 గంటల ప్రాంతంలో నా తల్లి పోచమ్మ ఊరు చివర నగల పోలంలో విగత జీవిగా పడి ఉందని మృతురాలి కూతురు చింత జ్యోతిక ఫిర్యాదులో పెర్కోంది. తన తల్లి మృతిపై అనుమనంగా ఉందని ఈ సంఘటనపై సమాగ్ర విచారణ చేసి చర్య తీసుకోవాలని ఆ పిర్యాదులో పెర్కోన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణ పోరాట వేదిక ఏర్పాటు

**పెద్దపల్లి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదికను ఏర్పాటు చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ప్రజా సంఘాలు, ,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని వేదిక కన్వీనర్లను నియామకం చేసుకున్నారు. ఇందులో ముడిమడుగుల మల్లన్న, మర్రి వెంకట స్వామి, తాళ్లపల్లి లక్ష్మణ్, వెంకట మల్లయ్య, రాజమల్లయ్య, రామిళ్ల బాపు, జిన్నాం ప్రసాద్,లెనిన్, బాలసాని రాజయ్య, దండు అంజన్న, ఎన్నుకున్నారు.



## పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమంగా అరెస్ట్ చేస్తారా?

- కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదు, నిర్బంధపాలన
- మాజీ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు నందిగం ప్రసాద్

**సత్తుపల్లి,ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:** బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు తలపెట్టిన 'చలో అసెంబ్లీ' ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు హైదారాబాద్ వెళ్లకుండా కల్లూరు పట్టణంలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు నందిగం ప్రసాద్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదని, నిర్బంధపాలన అని నిప్పులుచెరిగారు.మాజీ ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం సరికాదని హితవు పలికారు.ఇప్పటికైనా సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో కప్పలబంధం గ్రామ మాజీ సర్పంచ్ నందిగం ప్రసాద్,బత్తులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శీలం పుల్లారెడ్డి,చంద్రుపట్ల గ్రామ మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, యజ్ఞనారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ రావి సూర్యనారాయణ,ఎర్ర బోయినపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సింగిశాల పద్మప్రసాద్ తదితరులు వున్నారు.

## మాజీ ఎంపీటీసీను పరామర్శించిన సండ్ర!



**సత్తుపల్లి,ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:** సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు విసంపల్లి వెంకటేశ్వరరావు ఇటీవల పాముకాటుకు గురికాగ మెరుగైన వైద్యం నిమిత్తం ఖమ్మం పట్టణంలో గల కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అట్టి విషయాన్ని తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆసుపత్రికి వెళ్లి వెంకటేశ్వరరావుని పరామర్శించి, బిఆర్ఎస్ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పిం చారు. వెంకటేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిసిస్తూ భగవంతుడిని వేడుకుంటున్నానని సండ్ర తెలిపారు.

## డిఎల్‌పిఓగా జీవియస్ నారాయణ

**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలను జీవిఎస్ నారాయణ చేపట్టారు.ప్రస్తుతం ఏన్కూరు మండల పంచాయతీ అధికారిగా ఆయన విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు..

- ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఓపెన్ ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ
- ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఓపెన్ పదవ తరగతి పరీక్షలు రాసే 655 మంది అభ్యర్థులకు 4 పరీక్షా కేంద్రాలు, 898 మంది ఇంటర్ అభ్యర్థులకు మరో 4పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలో సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు 8 సిట్టింగ్ స్క్వాడ్, 2 ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎవరికి అనుమతి లేవని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ గది నందు సీసీ కెమెరా ఏర్పాటుకు జిల్లా విద్యా శాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపుకు తగిన బందోబస్తు కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ షాపులు మూసి వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం అత్యవసర మందుల కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష సమయానికి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా, పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టాలని అన్నారు.పరీక్షలకు సంబంధించిన సమాధాన పత్రాలు పోస్టల్ శాఖ ద్వారా డి.ఆర్.డి.సి. సెంటర్ కు పంపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర వర్మ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఓపెన్ స్కూల్ జిల్లా కన్వీనర్ పాపారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వన్ టైం సెటిల్మెంట్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

- కొత్తకోట మున్సిపాలిటీ కమీషనర్ సైదయ్య



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** కొత్తకోట మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా తెలంగాణ ప్రభుత్వం జీవో. ఆర్‌టి నం.154 ద్వారా ప్రవేశపెట్టిన వన్ టైం సెటిల్మెంట్ పథకం సద్వినియోగం చేసుకోవాలని కొత్తకోట మున్సిపాలిటీ కమీషనర్ సైద య్య అన్నారు.ఆస్తి పన్ను బకాయిలపై విధించిన వడ్డీపై 90శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఇట్టి అవకాశం మార్చి. 31. 2025 వరకు కలదు. కావున పట్టణ ప్రజలందరూ ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరడమైనది. అదేవిధంగా నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి కొత్తకోట పట్టణాభివృద్ధికి తోడ్పడగలరని కొత్తకోట మున్సిపాలిటీ కమిషనర్ సైదయ్య తెలిపారు.

## పెద్దమందడి చెరువులో భారీ మొసలి పట్టివేత



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి పెద్ద చెరువులో గురువారం భారీ మొసలి వెంకటన్న, రమేష్, దర్శన్ రాఘవేందర్ సమీపంలో చెరువులో ఉన్న చేపల్ని పరిశీలిస్తుండగా చెరువు ఒడ్డున మొసలి కనిపించింది. వెంటనే మత్సకారుల సంఘం అధ్యక్షులు వాకిటి నరేష్ కుమార్ సమాచారం అందించారు.నరేష్ కుమార్ వెంటనే సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు చీర్ల కృష్ణ సాగర్‌కి ఫోన్ ద్వారా సమాచారం చేరవేశారు. విష యాన్ని తెలుసుకున్న కృష్ణ సాగర్ వెంటనే తన బృం దంతో కలిసి పెద్ద చెరువు దగ్గరికి చేరుకొని చెరువు ఒడ్డుపైన పడుకోని ఉన్న మొసలిని బంధించారు.కృష్ణ సాగర్ మాట్లాడుతూ.. బంధించిన మొసలి ఏడు ఫీట్ల పొడవు 80 కేజీల బరువు ఉంటుందని తెలిపారు. బంధించిన మొసలిని గురించి వనపర్తి డిఎఫ్ఓ కేఎవిఎస్ ప్రసాద్ రెడ్డి, ఐఎఫ్ఎస్ సమాచారం ఇచ్చారు.వారు మొసలి సబంధించిన ప్రదేశానికి చేరుకున్నారు. డీఎఫ్ఓ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. వేసవి కాలం సమీపించినందున చెరువులులో నీటిమట్టం రోజురోజుకు తగ్గు ముఖం పట్టడంతో చెరువులోపల ఉండేటువంటి మొసలిలు సమీపాన ఉండే పంట పొలాల్లోకి రావడం జరుగుతుందని గొర్రెల పశువుల కాపరులు,గొర్రెల గుంపును చెరువుకు సమీపాన తీసుకొని వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవలని కోరారు. బంధించిన మొసలిని కృష్ణానది పరివాహక ప్రాంతంలో వదిలివేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద మందడి ఎస్సై యుగంధర్ రెడ్డి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నరేష్ కుమార్, విజయ్ రాజు,సాగర్ స్నేక్స్ సొసైటి సభ్యులు, నాయకులు సింగల్ విండో డైరెక్టర్ నరేష్. రాధాకృష్ణ. ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు..

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్
- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు
- స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి
- నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
- సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్ర మాలపై సెర్ఫ్ సీఈఓ డి. దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్‌లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవస రమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహి ళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సి లేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాల ని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్‌లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్‌లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యద ర్శి,మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటు వంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సం ఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్‌లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హొటల్ ఏర్పాటు చేసేం దుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందు బాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకత వకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్‌లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణిం చిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంతమందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలి ంచి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గతంలో ఖమ్మం జిల్లాలో ఉన్న 37 ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 137 కు పెంచడం జరిగిందని అన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉందని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, డిఈఓ సోమశేఖర శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- సునీల్ రెడ్డి**

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి మండలంలో వరి కోతల ప్రారంభమైన నేపథ్యంలో రైతుల సౌకర్యార్థం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారి టి.సునీల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ధాన్యం కొనుగోలు అంశంపై సత్తుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఈనెల 29లోపు మండలం లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తూ, అట్టి కొనుగోలు కేంద్రాలలో వేసవిని దృష్టిలో ఉంచుకొని కుర్చీలు, టెంటు మంచినీరు, వంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యోగేశ్వరరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఆర్ చిన్న నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి, వై శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఈఓ సాంబశివరావు ఐకెపి, ఏపియం సహకార సంఘం సీఈవోలు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకోండి

**- హరిప్రసాద్(జిల్లా కో ఆర్డినేటర్)**

**సత్తుపల్లి,ఆర్‌సి,తెలంగాణ ముచ్చట్లు :**

బాలల సంరక్షణ కమిటి సమావేశం గురువారం ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణంలో గల మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగింది.జిల్లా కో ఆర్డినేటర్ హరిప్రసాద్ మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం ద్వారా కలిగే లాభాలను ప్రచారం చేయాలన్నారు.బాల్య వివాహాలను అడ్డుకోవాలని, బాలల విద్యకు భంగం కలిగించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిడిపీఓ కనకదుర్గ,మండల ప్రత్యేకాధికారి సునీల్ రెడ్డి, ఏమ్‌పిఓ,పోలీస్ ఎస్ఐ, కార్మిక శాఖ జూనియర్ సహాయకులు శ్రీనివాస్,ఉపాధి హామీ అధికారి బాబురావు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ మహాలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ ఉద్యోగి సాంబశివరావు, ఐకెపీ సీసీ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి




**- దళారుల నుండి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత అధికారులదే!**

**- ఇంచార్జీ తహశీల్దార్**

**సత్తుపల్లి, ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**

వేంసూరు మండలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై గురువారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల ఇంచార్జీ తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ తన చాంబర్‌లో ఐకేపీ,సహకార సంఘాల ఉద్యోగులతో సమావేశమయ్యారు.దాళ్వా వరి పంటను రైతుల నుండి నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసే దానికి ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.దళారుల నుండి రైతులు మోసపోకుండా రక్షించాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు.ఈ సమావేశంలో ఏఓరాం మోహన్, ప్రసాద్,ఏఈఓలు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కోర్టులో జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాధించిన వెంకటేశ్వరరావు

**-అభినందించిన భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల సీనియర్ నాయకులు ఆపతి వెంకట్రామారావు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



తల్లాడ మండలం వెంగన్నపేట (గూడూరు) గ్రామ వాస్తవ్యులైన తొండపు వెంకటేశ్వరరావు గత 35 సంవత్సరాల కాలం నుండి ఖమ్మం జిల్లా కోర్టు నందు అడ్వకేటుగా, సామాజిక కార్యకర్తగా పేద ప్రజలకు నిస్వార్ధంగా న్యాయ సహాయాన్ని అందిస్తూ మూడున్నర దశాబ్దాల కాలం నుంచి జిల్లా కోర్టులో తమ సేవలను అందిస్తున్నారు. గురువారం ఖమ్మం జిల్లా కోర్టులో ఉత్కంఠ భరితంగా జరిగిన అధ్యక్ష పోటీలో తమ ప్రత్యర్థిపై 168 ఓట్ల మెజారిటీతో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలుపొందడం జరిగినది గెలుపొందిన తొండపు వెంకటే శ్వరరావు మన తల్లాడ మండల ప్రజలకు సుపరిచితుడు కావడం మన మండలం ప్రజల సౌభాగ్యమని పేదలకు మన మండల ప్రజలకు ఇతోధికంగా న్యాయ సహాయం అందించాలని ఈ విజయం తల్లాడ మండలానికి గూడూరు గ్రామానికి గర్వ కారణమని వారిని కన్న తల్లిదండ్రులు అభినందనీయులని, భాజ పా నాయకులు ఆ పతి వెంకట రామారావు వారిని అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాలుడు అదృశ్యం కేసు నమోదు

**- పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



పెద్దమందడి పోలీస్ స్టేషన్లో గురువారం బాలుడి అదృశ్యం కేసు నమోదయింది. పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి వివరాల ప్రకారం.. బాలుడి పేరు కావాలి వేణు 16 సంవత్సరాలు. నివాసం పోలికపాడు గ్రామం, గోపాల్‌పేట మండలం. అయితే గత మూడు నెలల క్రితం కనిపించకుండా పోయిన బాలుడు, పెద్ద మందడి మండలం జంగమయ్య పల్లి గ్రామంలో వంగూ రి రామచంద్రయ్య అను వ్యక్తి దగ్గర గొర్ల కాయడానికి జీతం ఉన్నాడన్న సంగతి తెలిసినది. నిన్న ఉదయం సమయం 7:30 నిమిషాల సమయంలో రామచంద్రయ్య గొర్ల దగ్గర ఉన్నటువంటి వేణు బాత్రూం వెళ్ళొస్తానని చెప్పి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. అదే విషయం బాలుని తండ్రికి తెలియజేయడం జరిగింది. చుట్టుపక్కల గ్రామాలలో తెలిసిన బంధువుల ఇంటి దగ్గర అన్నిచోట్ల వెతికి, గురువారం తప్పిపోయిన బాలుని తండ్రి బంగారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. కేసు నమోదయింది. పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి వివరాల ప్రకారం.. బాలుడి పేరు కావాలి వేణు 16 సంవత్సరాలు. నివాసం పోలికపాడు గ్రామం, గోపాల్‌పేట మండలం. అయితే గత మూడు నెలల క్రితం కనిపించకుండా పోయిన బాలుడు, పెద్దమందడి మండలం జంగమయ్య పల్లి గ్రామంలో వంగూరి రామచంద్రయ్య అను వ్యక్తి దగ్గర గొర్లు కాయడానికి జీతం ఉన్నాడన్న సంగతి తెలిసినది. నిన్న ఉదయం సమయం 7:30 నిమిషాల సమయంలో రామచంద్రయ్య గొర్ల దగ్గర ఉన్నటువంటి వేణు బాత్రూం వెళ్ళొస్తానని చెప్పి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. అదే విషయం బాలుని తండ్రికి తెలియజేయడం జరిగింది. చుట్టుపక్కల గ్రామాలలో తెలిసిన బంధువుల ఇంటి దగ్గర అన్నిచోట్ల వెతికి, గురువారం తప్పిపోయిన బాలుని తండ్రి బంగారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు.

## ఇఫ్తార్ దావత్‌లతో సోదరభావం, ఐక్యత పెంపు..







**-పవిత్ర రంజాన్ మాసం దాన ధర్మాలకు నెలవు..**

**-ఇఫ్తార్ దావత్‌లో పాల్గొని నమాజును ఆచరించిన ప్రముఖ వైద్యులు డాక్టర్. కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ భాస్కర్ రెడ్డి..**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఇఫ్తార్ దావత్ లు సోదర భావంతో పాటు ఐక్యతను చాటి చెప్తాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ కుసుమరాజు రవికుమార్, డాక్టర్ భాస్కర్ రెడ్డి అన్నారు.. గురువారం స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్, ఖమ్మం మెడికల్ స్టాఫ్ ఆద్వర్యంలో ఖమ్మంలోని పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఇఫ్తార్ దావత్‌లో వారి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.. 30 రోజుల కఠోర ఉపవాస దీక్షలతో కొనసాగే మాసం రంజాన్ మాసమని దాన ధర్మాలకు నెలవు రంజాన్ మాసమని వారన్నారు.. నెలవంక దర్శనంతో ఆరంభమైన ఉపవాస దీక్షలు 30 రోజుల తర్వాత మరల నెలవంక పునః దర్శనంతో రంజాన్ పండుగను జరుపుకునే అతిపెద్ద పండుగ రంజాన్ పండుగ అని వారు వ్యాఖ్యానించారు కఠోర ఉపవాస దీక్షలతో నిర్వహిస్తున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నామని వారన్నారు.. రంజాన్ మాసంలో ఐదు పూటల నమాజ్‌తో పాటు రంజాన్ ప్రత్యేక తరావిహ్ నమాజును ఆచరిస్తూ మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో పయనిస్తూ.. భక్తి శ్రద్ధలతో, దివ్య ఖురాన్ పఠనంతో, ఫిత్రా, జకాత్‌లతో జరుపుకునే త్యోహార్ రంజాన్ పండుగ అని వారు ఉద్ఘాటించారు.. ఉపవాస విరమణ ఇఫ్తార్ అనంతరం మగరిబ్ నమాజును ముస్లిం సోదరులతో పాటు ఆచరించగా, ముస్లిం మైనారిటీ సోదరులు, శ్రేయోభిలాషులు వారిని మెహరూ మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ అన్వర్, డాక్టర్ ఫయాజ్, డాక్టర్ జియా, జోయా నర్సింగ్ హెూమ్ అధినేత రబ్బాని, డాక్టర్ కరీమ్ ,ఇతర విభాగాల వైద్యులు, స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాగి పాత్రలో మంచినీళ్ళు తాగితే ఎంత మంచిదో ..?



**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

రాగి పాత్ర... అంటే ఏంటి అని అడిగే వాళ్ళు కూడా ఉంటారు ఈ రోజుల్లో. ఎందుకంటే... ఇపుడంతా ప్లాస్టిక్, గాజు గ్లాసులే ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. వీలైతే పేపర్ గ్లాసులు కూడా వాడేస్తున్నారు. కానీ, రాగి పాత్రలో మంచినీళ్ళు తాగితే ఎంత మంచిదో తెలుసా? ఇది బ్యాక్టీరియాను అరికడుతుందని పరిశోధనలో తేలింది.రాబ్ రీడ్ అనే మైక్రో బయాలజిస్ట్ ప్లాస్టిక్, మట్టి, రాగి పాత్రలలో విరోచనాకారి అయిన బాక్టీరియాతో కూడిన నీటిని వాటిలో ఉంచి, 48 గంటల తరువాత ఆ నీటిపై పరిశీలన చేశాడు. రాగి పాత్రలో ఉంచిన నీళ్ళలో బాక్టీ రియా శాతం తగ్గింది. అదే ప్లాస్టిక్, మట్టి పాత్రలో ఉన్న బాక్టీరియా శాతం రెండింతలు అయ్యింది.

**రాగి పాత్ర వల్ల ఉపయోగాలు:**

జీర్ణ వ్యవస్థకు మంచిది: రాగి పాత్రలో నీరు తాగడం వల్ల అసిడిటీ, గ్యాస్, అజీర్ణం వంటివి తగ్గడమే కాకుండా, కడుపుకి హాయి కలిగించి, ప్రాణాంతకరమైన బాక్టీరియాను కూడా నిర్మూలిస్తుంది. కిడ్నీ, లివర్ చురుకుగా పనిచేయడంలో తోడ్పడుతుంది.

**బరువు తగ్గిస్తుంది:** మనం అధిక బరువు తగ్గడానికి రకరకాల పండ్లు, కూరగాయలు వంటివి తింటూ ఉంటాం. కాని వాటివల్ల వచ్చే ప్రయోజనాల కన్నా, వాటికి ఖర్చుపెట్టిన డబ్బు వ్యర్థం అయిందన్న దిగులే ఎక్కువ. రాగి పాత్రలో నీరు తాగడం వల్ల అది జీర్ణ వ్యవస్థను సరైన మార్గంలో నడిచేలా చేసి, కొవ్వు మరియు ఇతర చెడు బాక్టీరియాను శరీరం నుండి తీసేస్తుంది.

**గాయాలను త్వరగా నయం చేస్తుంది:** రాగిలో ఉండే యాంటి-బాక్టీరియాతత్వం శరీరంలోని అనేక గాయాలను వేగంగా నయం చేయడంతో పాటు రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరిచి, శరీరంపై ఉన్న గాయాలనే కాకుండా లోపల ఉన్న గాయాలను, ముఖ్యంగా కడుపులో ఉన్న గాయాలను కూడా తగ్గించడంలో సహాయం చేస్తుంది.

**వయసును దాచేస్తుంది:** కొంతమంది ఆరోగ్యపరంగా ఎంత చురుకుగా ఉన్నా వారి వయసుకు మించి కనిపిస్తూ ఉంటారు. ఈ సమస్య నుంచి బాధపడేవారు చాలామంది ఉన్నారు. ఇలాంటి వారు రాగి నుండి ఉత్పత్తి అయ్యే ప్రయోజనాలతో వారి సమస్య నుండి విముక్తి లభిస్తుంది. ముఖంపై ఉన్న మచ్చలు, ముడతలు వంటివి రాగి తగ్గిస్తుంది.

**క్యాన్సర్ వ్యాధి నుండి పోరాడుతుంది:** రాగిలో ఉండే యాంటి-ఆక్సిడెంట్స్ క్యాన్సర్ వంటి ప్రాణాంతకరమైన రోగాల నుండి కాపాడుతాయి. అమెరికన్ క్యాన్సర్ సొసైటీ వారు చేసిన పరిశోధనాల ప్రకారం రాగి క్యాన్సర్‌ను ఎలా రానివ్వకుండా చేస్తుందో కనుగొనలేకపోయారు. కాని రాగి నిరంతరం క్యాన్సర్ వ్యాపింపజేసే వైరస్‌ను అడ్డుకోవడంలో తోడ్పడుతుందని ఆ పరిశోధనల్లో తేలింది.

**మెదడును మెరుగుపరుస్తుంది:** మన శరీర భాగంలో అతి ముఖ్యమైన అవయవాల్లో ఒకటి మెదడు. మనిషి శరీరంలో ప్రతీ ఒక్క భాగానికి మెదడుతో సంబంధాలు కలిగి ఉంటాయి. మెదడు నుండి ఆయా భాగాలకు న్యూరాన్ల ద్వారా సంకేతాలు అందుతాయి. ఈ న్యూరాన్లను మైలిన్ తొడుగు కాపాడుతుంది. రాగిలో ఉండే విలువైన పదార్థాలు ఈ మైలిన్ తొడుగును కపాడంతో పాటు, మెదడును చురుకుగా, యవ్వనంగా తయారుచేస్తుంది.

ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వారి ప్రకారం రాగిని రోజుకు 12మి.గ్రా కన్నా ఎక్కువ తీసుకునే అవసరం లేదు అంటే రాగి పాత్రలో కనీసం 8 గంటలు ఉంచిన మంచి నీటిని రోజుకి 3 నుంచి 4 సార్లు తీసుకుంటే సరిపోతుంది. అలాగే రాగి పాత్రని సబ్బుతో కాకుండా సగం కోసిన నిమ్మ చెక్కతో లేదా వంట సోడాతో రుద్ది నీటితో కడిగితే సరిపోతుంది.



## పాస్టర్ ప్రవీణ్ ది పొలిటికల్ హత్య?

**సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

సికింద్రాబాద్ లోని క్లాక్ టవర్ వద్ద పాస్టర్ ప్రవీణ్ మృతదేహానికి ప్రజాశాంతి పార్టీ అధినేత కే ఏ పాల్ నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ఎస్పీ, అడిషనల్ ఎస్పి టిఎస్పి సీఐలతో మాట్లాడాను. వారంతా మాట్లాడినవి అబద్ధాలే అని అన్నారు. 38 గంటలు దైవజనులను టెర్రరిస్టులాగా చూస్తూ లాటి చార్జ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఒక దైవజనుని ఇంత కిరాతకంగా చంపిన వారిని విడిచిపెట్టి ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనని చూపించాలని ప్రయత్నిస్తున్న పోలీసుల చేతగాని తనం అని అన్నారు. 36 గంటలు ఒక మనిషి మృతి చెందతే పోస్టుమార్టం చేయకుండా ఉంటారా. క్రైమ్ సీన్లు విడవకుండా చూడాల్సిన బాధ్యత లేదా అన్నారు. 24 గంటలుగా ఇన్వెస్టిగేషన్ సరిగా చేయలేకపోవడం శోచనీయమని అన్నారు. సుమోటో కింద కేసు తీసుకొని దర్యాప్తు జరిపాలని క్రైమ్ సీన్ ప్రొటెక్ట్ చేసి ఇవన్నీ కోర్టులో దాఖలు చేయనునట్లు తెలిపారు. ఏపీ ఆంధ్రప్రదేశ్లో మోడీ గవర్నమెంట్ ఆదాయంలో స్టీల్ ప్లాంట్ అమ్ముకుంటుంటే ఆపాలని ఆర్డర్ తీసుకోవచ్చానా లేదా అని గుర్తు చేశారు. సుప్రీంకోర్టులో రాజకీయ నాయకులు సెలబ్రేట్‌ల మీద బెట్టింగ్ యాప్‌ల ద్వారా 500 మిలియన్ల 50 కోట్ల యువకుల జీవితాలు నాశనం అవుతున్నాయని సరైన న్యాయం జరిగేలా చూడాలని సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టులను పిటిషన్లువేశాననినని అన్నారు. ప్రవీణ్ పాస్టర్ ను దారుణంగా చంపిన పట్టించుకున్న వారు ఎవరు లేరని 70 శాతం దైవజనులు ఆయనను మృతదేహాన్ని తీసుకువెళ్లాలని ఎస్పీతో అన్నట్లు చెప్పడం దారుణం అన్నారు. ఆ దేశంలో అదే సమయంలో లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటు అన్నారు కొంతమంది దైవజనుల మధ్య ఐక్యత లేకపోవడమే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని అన్నారు. ఐక్యతతో ముందుకు వెళ్తే ఇలాంటి ఘటన పునరావృతం కావాని అన్నారు. మణిపూర్‌లో ఎంతోమంది మరణాలు జరిగిన న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. పోస్టుమార్టం రిపోర్ట్ ద్వారా న్యాయం జరగకపోతే తెలంగాణ గాంధీ ఆసుపత్రిలో రి పోస్టుమార్టం చేయించడానికి పోరాడతానని అన్నారు. మణుగూరులో వేలమందిని చంపేస్తే న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఇంటికి వెళ్లి పూర్తి విచారణ జరిపాలని పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో ప్రతి మరణానికి న్యాయం జరిగిందని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్రైన్ పాస్టర్ ది హత్య అని నిరూపించడానికి పూర్తి విచారణ జరపాలని పోస్టుమార్టం నివేదిక వెల్లడించాలన్నారు. ప్రవీణ్ పాస్టర్ హత్య కేవలం పొలిటికల్ డ్రామా హత్యా అని అన్నారు. ప్రవీణ్ పగడాల లాంటి హత్యలు జరగకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## కరీంనగర్ లో క్షుద్రపూజల కలకలం!



**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు :**

మంత్రాలకు చింతకాయలు రాలవు అని కొందరు అంటారు కదా.. ఎందుకు రాలవో చూస్తామంటున్నారు కొందరు మాయగాళ్లు. ప్రజలను నమ్మించి, మాటల్తో మాయ చేసి ఓం భీమ్ భుష్ అని మంత్రాలు మాత్రం మారడం లేదు. ప్రస్తుతం అంతరిక్షంలో రాకెట్లు దూసుకెళుతున్నాయి. అరచేతిలోనే ప్రపంచాన్ని చూడగలుగుతున్నారు. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్నాయి. కానీ ఇలాంటి మూఢ నమ్మకాలు రాజ్యం ఏలుతున్నాయి. చేతబడి, క్షుద్రపూజల పేరుతో జనాలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. తాజాగా జనగామ జిల్లాలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. ఏకంగా యువతి లోదుస్తులు క్షుద్ర పూజలలో కనిపించడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. కోడిని బలిచ్చి, పసుపు, కుంకుమ నిమ్మకాయలతో పూజలు చేసినట్లు అనవాళ్లు ఉన్నాయి. క్షుద్రపూజలు చేసిన స్థలంలో యువతి లోదుస్తులు లభించాయి. యువతికి చేతబడి చేసినట్లుగా స్థానికులు అనుమానిస్తున్నారు.అయితే అర్ధరాత్రి సమయంలో మంత్రాల శబ్దాలు విని కొందరు రైతులు.. ఘటనా స్థలానికి చేరుకున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అక్కడ రైతులను చూసి ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు వారు తెలిపారు. వెంటనే గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో.. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీని వెనుక ఎవరున్నారు. ఆ ముగ్గులో ఉన్న దుస్తులు ఎవరివి అన్న కోణంలో పరిశీలిస్తున్నారు. ఎవరైనా యువకులు కావాలనే వశీకరణం పేరుతో ఇలాంటి చర్యలకు పాల్పడవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారుఎవరు చేశారో ఎందుకు చేశారో తెలీదు. కానీ రోడ్లపై ఇలా భయంకరమైన పద్ధతిలో పూజలు చేయడం గ్రామాల్లో సంచలనంగా మారింది. స్త్రీ ఆకారంలో ముగ్గు వేయడం.. అందులో ఓ యువతిలో దుస్తులు ఉండటం చూసి స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సైకో పూజలు చేస్తుంది ఎవరు? చేయిస్తుంది ఎవరు పట్టుకుని జైల్లో వేస్తే.. వీళ్ల పవర్ ఏంటో తెలుస్తుందని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.మంత్రాల శబ్ధం వస్తున్న వైపు నెమ్మదిగా.. అడుగుల శబ్దం రాకుండా జాగ్రత్తగా వెళ్తున్నారు. ముందుకు వెళ్తున్నా కొద్దీ మంత్రాలు మరింత గట్టిగా వినిపిస్తున్నాయి. స్టెతస్కోప్ అవసరం లేకుండానే.. వాళ్ల గుండె చప్పుడు వాళ్లకే వినిపించేంతగా భయం పెరుగుతోంది. అయినా సరే.. వెనక్కి వెళ్లకుండా ఈ మంత్రాల సంగతేంటో తెలుసుకోవాలని నిర్ణయించుకుని ముందుకే సాగారు. కాస్త దూరం వెళ్లిన తర్వాత ఓ పొలం దగ్గర.. ముగ్గురు వ్యక్తులు కూర్చుకుని కనిపించారు. వాళ్ల అక్కడ ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకు కాస్త వేగంగా అడుగులు వేసేసరికి.. ఆ అలజడి విన్న ముగ్గురు రైతులను చూశారు. ఇంకేముంది.. అన్నీ అక్కడే వదిలేసి మెరుపు వేగంతో అక్కడి నుంచి పారిపోయారు. వాళ్లను పట్టుకునేందుకు రైతులు కూడా ప్రయత్నించారు కానీ.. ఫలితం లేకపోయిందిఅప్పటివరకు ఆ ముగ్గురు కూర్చున్న దగ్గరి సన్నివేశం చూసి.. రైతులకు గుండెలు కడుపులోకి జారిపోయాయి. అక్కడ ఆ ముగ్గురు చేసింది.. మీరనుకున్న ట్టుగానే క్షుద్రపూజే. అచ్చంగా పొలిమేర సినిమాలో చేసినట్టుగానే.. పసుపు, కుంకుమ, గులాల్‌తో ముగ్గేసి.. అందులో నిమ్మకాయలు పెట్టి, కోడిని కూడా బలిచ్చారు. అవన్నీ చూసి రైతులు భయపడగా.. అక్కడున్న మరో ఐటమ్ చూసి ఆశ్చర్యం కలిగింది. అదే.. అమ్మాయి లోదుస్తులు. అక్కడ క్షుద్రపూజ చేస్తున్నారు అందులో అమ్మాయికి చెందిన లోదుస్తులు ఉన్నాయంటే.. వాళ్లు ఎవరో యువతి మీద ఈ బ్లాక్ మ్యాజిక్ ప్రయోగిస్తున్నారని రైతులకు అర్థమైంది. గుండెలు గులాబ్ జాములయ్యే ఈ ఘటన.. జనగామ జిల్లాలోని పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో చోటు చేసుకుంది. ఈ క్షుద్ర పూజల విషయం గ్రామంలో తెలియ టంతో.. గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతు న్నారు. అసలు ఆ క్షుద్రపూజలు చేసిన ముగ్గురు వ్యక్తులు ఎవరూ..? వాళ్లు ఏ అమ్మాయి మీద బ్లాక్ మ్యాజిక్ చేశారన్నది.. ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ప్రపంచమంతా విజ్ఞా నంతో అంతరిక్షంలోకి వెళ్తుంటే.. మన వాళ్లు మాత్రం ఇప్ప టికీ పసుపు, కుంకుము, నిమ్మకాయలు, నల్లకోడి, వెం ట్రుకలు అంటూ క్షుద్రపూజలు, బ్లాక్ మ్యాజిక్ అంటూ ఇంకా అర్ధరాత్రులు భయపెట్టే విన్యాసాలు చేస్తూనే ఉన్నారు. వాటిని చూస్తూ జనాలు భయపడుతూనే ఉన్నారు. అందులోనూ.. ఈ తాజా ఘటనలో ఓ అమ్మాయికి చెందిన లోదుస్తులతో క్షుద్రపూజలు చేస్తున్నారంటే.. ఎంతకు దిగజారి పోయారన్నది అర్థం చేసుకోవచ్చుముగ్గులు, నిమ్మకా యలు వేసి క్షుద్ర పూజ లు చేయడం ఇటీవల ఎక్కడ బడితే అక్కడ దర్శనమిస్తున్నా యి. ఇదంతా ఓ పెద్ద మూఢ నమ్మకం అని వివరించనా.. కొంత మంది మాత్రం మూర్ఖంగా వ్యవ హరిస్తూ.. ఇలాంటి పూజలు నిర్వహిస్తున్నారు. గుప్త నిధుల కోసం, ప్రత్యర్థులను నాశనం చేయడం కోసం క్షుద్రపూజలకు పాల్పడుతున్నారు కొందరు మూర్ఖులు.

## డీలిమిటేషన్ వల్ల సౌత్‌కు అన్యాయం..

మొదటి పేజీ తరువాయి

ఎస్టీ సీట్లను పెంచాలని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రయోజనం కోసం జమ్మూకశ్మీర్, అసోంలో నియోజకవర్గాలు పెంచారని ఉదహరించారు.

**మన ప్రాతినిధ్యం 24 నుంచి 19 శాతానికి పడిపోతుంది : సీఎం రేవంత్**

డీలిమిటేషన్‌పై తమిళనాడు సీఎం స్టాలిన్ ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశం గురించి కూడా సీఎం రేవంత్ ప్రస్తావించారు. నియోజ వర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికన చేపట్టడాన్ని వాజ్‌పేయి సైతం వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఈ ప్రక్రియను ఎంత మాత్రం అంగీకరించబోమని, ఒకవేళ ఈ విధానం అమల్లోకి వస్తే లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 నుంచి 19 శాతానికి పడిపోతుం దని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అందరం ఒకే మాటపై ఉందామని పార్టీలను కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం సిక్కిం, జమ్మూ కశ్మీర్ నియోజక వర్గాలను పెంచిన కేంద్రం పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజక వర్గాలను ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. పార్లమెంటులో 24 శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు 36 శాతం పన్నులు కడుతున్నా అందులోంచి తిరిగి వచ్చేది తక్కువే అని అన్నారు. ఇందుకు భిన్నంగా కేంద్రం పన్నుల్లో ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు ఎక్కువ వాటా ఉందని అన్నారు.

## ముగ్గురు పిల్లలు ఉన్నా.. పోటీకి అర్హత..?

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీ రాజ్ శాఖ ఇప్పటికే ఎస్ఈసీకి సమర్పించింది. గతేడాది ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీ కాలం, జులైలో ఎంపీటీసీల పదవీకాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు తర్వాత నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే ఛాన్సుంది.

## పొన్నంతో సత్తుపల్లి ఎమ్మెల్యే భేటీ

మొదటి పేజీ తరువాయి

డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భేటీ అయ్యారు. సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు,పలు సమస్యలుపై చర్చ జరిపారు. ఎమ్మెల్యే తో పాటు మహిళా శాసనసభ్యులు పర్నికా రెడ్డి, యశశ్వని రెడ్డి పాల్గొన్నారు.

## హెూరా హెూరీగా బార్ అసోసియేషన్ ఎన్నికలు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం బార్ అసోసియేషన్ గురువారం జరిగిన న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలలో 816 ఓట్లకు గాను 717 ఓట్లు పోల్ అయ్యాయి. ఖమ్మం (న్యాయవాదులు) బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పదవికి పోటీ చేసిన వెంకటేశ్వరరావు తొండపు, 426 ఓట్లు రాగా వెంకటేశ్వరుగుప్తా సుగ్గలకు 258 ఓట్లు రావటతో 168 ఓట్ల మెజారిటతో వెంకటేశ్వరరావు తొండపు ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా విజయం సాధించాడు. విజయరాఘవ అయ్యాదేవర కి 17 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షుడు పదవికి పోటీ చేసిన జింజిరాల విజయశాంతకు 277 ఓట్లురాగా ఎస్కే జానీమియాకు 272 మల్లెం రవిప్రసాద్ కు 147 ఓట్లు వచ్చాయి. 5ఓట్ల మెజారిటీతో జింజిరాల విజయ శాంత విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన గద్దల దిలీప్ కుమార్‌కు 373 ఓట్లు రాగా తెల్లాకుల రమేష్ బాబుకు 334 ఓట్లు వచ్చా యి. 39 ఓట్ల మెజారిటతో గద్దల దిలీప్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించాడు. క్రీడాకార్యదర్శి పదవికి కే.వి.వి.లక్ష్మీకి 424 ఓట్లు రాగా రాందాస్ నాయక్ ధరావత్ కి 279 ఓట్లు రాగా 145 ఓట్ల మెజారిటతో క్రీడాకార్యదర్శిగా కే.వి.వి.లక్ష్మీ విజయం సాధించారు. గ్రంథాలయ కార్యదర్శి పదవికి పోటీ చేసిన సింగారపు రాంబాబుకి 356 ఓట్లు రాగా దేవరకొండ కళ్యాణికి 345 ఓట్లు వచ్చి 11ఓట్ల మెజారిటితో గ్రంథాలయ కార్యదర్శిగా సింగారపు రాంబాబు విజయం సాధించాడు. సంయుక్త కార్యదర్శి పదవికి మేకల నవీన్, ట్రెజరర్ పదవికి పి.నరసింహారావు, మహిళా ప్రతి నిధి పదవికి పొరిక ఇందిర ఒక్కరే నామినేషన్ దాఖలు చేయటంతో సంయుక్త కార్యదర్శిగా మేకల నవీన్, ట్రెజరర్‌గా పి.నరసింహారావు, మహిళా ప్రతి నిధిగా పొరిక ఇందిర ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్టు ప్రకటించటం జరిగింది.

# సెయింట్ ఆన్స్ పాఠశాల అనుమతులు రద్దు చేయాలి

-ఎమ్మెల్యే సొంతవూరిలోనే సర్వే చేద్దాం..
-వడగండ్ల బాధితులను సత్వరమే ఆదుకోవాలి..
-ఎల్ఆర్ఎస్ గడువును మరో నెలరోజులు పొడగించాలి..
- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి



**పెద్దపల్లి-, తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్రంలో రైతులకు రూ.2లక్షల మేర రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు ప్రచారం చేస్తోందని భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి మండిపడ్డారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సొంత ఊరిలో సర్వే చేయడానికి తాము సిద్దమని, ఎంతమంది రైతులకు రూ.2లక్షల మేర రుణం మాఫీ అయ్యిందో తేలుతుందని స్పష్టం చేశారు. రూ.2లక్షల కంటే అధికంగా రుణాలు పొందిన రైతుల పరిస్తితి ఏంటని, సరైన విధానం అమలు చేయకపోవడం వల్ల రాష్ట్రంలోని రైతులు ఆగం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి సత్వరమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. డి83 ద్వారా చివరి ఆయకట్టు భూములకు నీరందించాలని కోరారు. ఎల్లంపల్లిలో నీరు లేకపోతే ఎస్సారెస్పి నుండి నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు.

**రైతుసమస్యలపై ఉద్యమాలు..**
రాష్ట్రంలో అస్థవ్యస్థ పరిపాలన కొనసాగుతున్నదన్న గుజ్జుల, అసమర్థ నిర్ణయాల వల్ల రైతులు నిండా మునుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భారీ రైతు ఉద్యమాలకు పిలుపునిచ్చినట్లు గుజ్జుల తెలిపారు. అదే విధంగా ఇంటర్నెట్ సర్వర్ సమస్యలతో చెల్లింపులు జరపలేకపోతున్న వారి కోసం ఎల్ఆర్ఎస్ చెల్లింపు గడువు తేదీని మరో నెల రోజులు పొడగించాలని గుజ్జుల డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా హనుమాన్ మాలధారణ వేసిన విద్యార్థి పట్ల అనుచితంగా వ్యవహరించిన సెయింట్ ఆన్స్ పాఠశాల అనుమతులు రద్దు చేయాలని సంజీవరెడ్డి డిమాండ్ చేశారు.
ఇదే విషయమై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పర్ష సమ్మయ్య, కడారి అశోక్ రావు, జంగ చక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, శాతరాజు రమేష్, మంతెన క్రిష్ణ, ఎండి ఫహీం, శ్రీనివాస్ గౌడ్, మౌటం నర్సింగం, స్వతంత్ర కుమార్, కొమిరిశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోండి

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్న లిస్టులలో చాలా వరకు తక్కువ, మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని, తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతి నిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ, కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడు తూ వారిపై ఆర్థిక భారం పడ కుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50శాతం రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికే యులు, వారి సంఘాలు మూడే ళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరా జు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50శాతం రాయితీ కల్పించడమ నేది సమంజసం, సముచితమని ఎంపీ చెప్పారు.



## న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులుగా లింగారెడ్డి నియామకం

**ధర్మారం- తెలంగాణముచ్చట్లు :**
నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు న్యాయవాదుల అసోసియేషన్ ఎన్నికలను గురువారం కొర్టు ఆవరణలో నిర్వహించారు. అధ్యక్షులుగా గడ్డం లింగారెడ్డి ,ఉపాధ్యక్షురాలుగా బీస వేని మల్లిశ్వరి, ప్రధాన కార్యదర్శిగా ఈదుల ప్రదీప్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా పి. సందీప్ కుమార్,కొశాదికారిగా అకారి రాజేశం, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా బీమారపు సంపత్, ఈసీ సభ్యులుగా ఆశొక్ రెడ్డి, లక్ష్మి నర్సయ్య తొ పాటు తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## జీవనోపాధి పునరుద్ధరణ సహాయ కార్యక్రమం



**మరిపెడ, తెలంగాణ ముచ్చట్లు :**
వెల్స్ ఫార్గో, యునైటెడ్‌వే ఆఫ్ హైదరాబాద్ సహకారంతో, మరిపెడ మండలంలో వరదల వల్ల తీవ్రంగా ప్రభావితమైన బాలిని, ధర్మారం, సీతారాం తండా, ఉల్లెపల్లి, గ్రామాల్లోని ప్రజలకు జీవనోపాధి పునరుద్ధరణ సహాయ కార్యక్రమం నిర్వహించారు.

**పశుసంవర్ధక మద్దతు:**
సీతారాం తండా 18 కుటుంబాలకు, ఒక్కొక్కరికి మూడు మేకల చొప్పున ఉలేపల్లి18 కుటుంబాలకు మూడు మేకలు చొప్పున, బాల్ని ధర్మారం 12 కుటుంబాలకు మూడు మేకల చొప్పున మొత్తం 48 కుటుంబాలకు144 మేకలను పంపిణీ చేసి, వారి జీవనోపాధిని మెరుగుపరిచారు. యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ బృందం సమన్వయంతో ఈ సహాయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. కార్యక్రమాన్ని నిర్వహించిన బృంద సభ్యులు కందూరి రాములు మేనేజర్ ప్రశాంత్, పోలెపల్లి రమేశ్, సూర్యప్రకాశ్, ప్రవీణ్ ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా ఎమ్మార్వో సైదులు, మెరుగు భరత్ సీనియర్ మేనేజర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వరద ప్రభావిత కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించి, వారి జీవితాలను పునరుద్ధరించడమే తమ లక్ష్యం అన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం



**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం సభ్యులు తెలిపారు. గురువారం పట్టణంలోని శివాని ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ మహిళలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే స్పందించి సంబంధిత విభాగా లకు సమాచారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు మహిళా కానిస్టేబుల్ జ్యోతి, శ్రీలత, పాఠశాల కరస్పాండెంట్, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ అకెనపల్లి ఖండ కమిటీ ఎన్నిక



**బెల్లంపల్లిటౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
విశ్వహిందూ పరిషత్ బెల్లంపల్లి ప్రఖండ కార్యదర్శి మిట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం బుచ్చయ్యపల్లి గ్రామంలో ఖండ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా మిట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ యువత దేశ భక్తి, దైవ భక్తి కలిగి హిందూత్వ పరిరక్షణకై పాటుపడాలని సమాజంలో హిందువుల పైన జరుగుతున్న పలు సందర్భాలను వివరించారు. రానున్న రోజుల్లో యువకులు, ప్రజలు అందరు దేశ శ్రేయస్సు కొరకు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాణావేన రాజు, బుడిమే విజయ్ కుమార్, రాజూరి రాజయ్య, పందిర్ల రమేష్, తోకల రమేష్, మేకల పవన్, బండ్ల పవన్, జంభోజు సాయి, అన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అండదండలతోనే మట్టి దందా..?

- బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి
-పట్టుకున్న మట్టిని తరలిస్తుంటే ఏంచేస్తున్నారు..
-రూ.2కోట్ల ప్రభుత్వ ధనం లూటీచేసిన అక్రమార్కులు
- అక్రమ మట్టి తరలింపుపై అధికారుల చర్యలేవి



**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలో కొనసాగుతున్న అక్రమ మట్టిదందాపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో పాటు ప్రభుత్వ అధికారి గిర్దావరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గతంలో ఆరుగురు ఇటుక బట్టీల యజమానులు మైనింగ్ శాఖ నుండి అనుమతి పొందిన దాని కంటే ఎక్కువ మొత్తంలో మట్టి తవ్వకాలు జరిపారని, విషయం వెలుగులోకి రావడంతో విచారణ జరిపిన అధికారులు అధికంగా ఉన్న మట్టిన ఒకచోట కుప్పలు పోయించి సీజ్ చేశారని తెలిపారు. టెండర్లు వేసి మట్టిని విక్రయించి వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాల్సిన అధికారులు గతంలో తవ్వకాలు జరిపిన కంపెనీలకు మళ్ళీ ఎలా మట్టిని ఉచితంగా అప్పజెప్పుతారని ప్రశ్నించారు. ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన నివేధిక ప్రకారం 70వేల మెట్రిక్ టన్నులకు గానూ లక్షా 65వేల 5వందల పది మెట్రిక్ టన్నుల మట్టిని తవ్వుకున్నారని అరోపించారు. దీనిపై రూ.38 లక్షల 56 వేల 3 వందల ఇరవై తొమ్మిది జరిమానా విధించారని వివరించారు. జరిమానా చెల్లించకుండానే ఇటుక బట్టీల యాజమాన్యం మట్టిని తరలించడంపై సురేష్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.

**గిర్దావరు ఆడియో ప్రదర్శన..**
అక్రమంగా తరలిస్తున్న మట్టి వాహనాలను వదిలిపెట్టాలని గిర్దావరు సిబ్బందిని ఆదేశిస్తున్న ఆడియో లీకయ్యింది. ఆడియో సంభాషణను సురేష్ రెడ్డి విలేకరుల ముందు ప్రదర్శించారు. ఎవరి అండ చూసుకొని గిర్దావరు వాహనాలను వదిలిపెట్టమని ఆదేశిస్తున్నారో ప్రజలకు తెలపాలన్నారు. గత ప్రభుత్వంలోని మాజీ ఎమ్మెల్యే అక్రమంగా ఇసుక, మట్టి దందా చేస్తూ రూ.కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నాడని, తాను గెలిచిన వెంటనే జైలుకు పంపిస్తా అంటూ తొడగొట్టిన ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. రూ.2కోట్ల స్కాములో ఎమ్మెల్యేకు హస్తం ఉందని ఆరోపించారు.

**అక్రమార్కులను వదిలిపెట్టను..**
గత మూడేళ్ళుగా ఇసుక, మట్టి తవ్వకాలపై న్యాయస్థానాల్లో అలుపెరుగని పోరాటం చేస్తున్నానని, ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్ కేసులో విజయం సాధించానని తెలిపిన ఆయన, అక్రమార్కులను వదిలిపెట్టబోనని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటుకబట్టీల యజమానులకు వేసిన జరిమానాను వసూలు చేసి ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరు, సంభందిత అధికారులు సత్వరమే స్పందించాలని సురేష్ రెడ్డి కోరారు.

## రామచంద్రనాయక్‌కు మంత్రిగా అవకాశం కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వల్లెపు కొండయ్య

**మరిపెడ , తెలంగాణ ముచ్చట్లు :**
ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని మరిపెడ మండలం గిరిపురం గ్రామం పార్టీ అధ్యక్షుడు వల్లెపు కొండయ్య గురువారం విలేకర్ సమావేశంలో మాట్లాడుతూ .తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని వారి కోరారు ,రాష్ట్రంలో 32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాల్సిందే,త్వరలో మంత్రి మండలి విస్తరణ జరగ నున్న నేపథ్యంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామ చంద్రనాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొంది నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ ఆనతి కాలంలోనే నియోజక వర్గ ప్రజలతో పాటు జిల్లా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. గడచిన బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ జిల్లా అన్నిరంగాల్లో ఎనుక బాటుకు గురైంది కావున సీఎం రేవంత్ రెడ్డి యువకుడైన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి అవకాశం కల్పించాలని ప్రభుత్వన్ని పార్టీ అధిష్టానాన్ని కోరారు.

## సంత నిర్వహణకు వేలంపాట



**మొగుళ్లపల్లి , తెలంగాణ ముచ్చట్లు :**
మండల కేంద్రంలో వారంతపు సంత వేలం పాటను మొగుళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ అధ్యక్షతన. మొగుళ్లపల్లి స్పెషల్ ఆఫీసర్ సునీత, ఎంపీఓ సుభాష్ చంద్రబోస్ సమక్షంలో.. వేలంపాటను గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించగా.. వేలంపాటలో 5వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి 16 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది. వారంతపు సంత వేలంపాటను నిర్వహించగా.. ఒక సంవత్సరంనకు 90 వేల రూపాయలకు. వేలంపాటలో మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన మంగళపల్లి శ్రీనివాస్, వేలంపాట ద్వారా వారంతపు సంతను దక్కించుకున్నారు. వారంతపు సంతలో గ్రామ పంచాయతీ నియమ నిబంధనలు పాటించి వారంతపు సంతను విజవంతం చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని మొగుళ్లపల్లి స్పెషల్ ఆఫీసర్ సునీత అన్నారు. వేలంపాటలో గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## టెస్లాకు వరుస షాకులు..

**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు :**
చైనాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం బీవైడీ ఇదివరకే ఎలన్ మస్క్, టెస్లా ఆధిపత్యానికి సవాల్ విసురుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు, యూరప్‌కు చెందిన మరో రెండు ప్రముఖ కార్ల తయారీ సంస్థలు బీఎండబ్ల్యూ, ఫోక్స్‌వ్యాగన్ కూడా అమ్మకాల విషయంలో టెస్లాను వెనక్కి నెట్టాయి. టెస్లాకు చైనా, అమెరికా తర్వాత యూరప్ అతిపెద్ద మార్కెట్. కానీ ఇక్కడ కూడా చైనాకు చెందిన బీవైడీ.. టెస్లాకు గట్టి పోటీ ఇస్తుంది. అంతేకాకుండా, యూరప్‌కు చెందిన ఫోక్స్‌వ్యాగన్, బీఎండబ్ల్యూ గ్రూప్ ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు యూరోపియన్ మార్కెట్‌లో గణనీయంగా పెరిగాయి. దీని ప్రభావం టెస్లా అమ్మకాలపై స్పష్టంగా కనిపిస్తోంది. యూరోపియన్ మార్కెట్‌లో ఫిబ్రవరి నెల టెస్లాకు అంతలా కలిసి రాలేదు. రాయిటర్స్ వార్తా సంస్థ కథ నం ప్రకారం, జాటో డైనమిక్స్ అనే రీసెర్చ్ ప్లాట్ ఫామ్ విడుదల చేసిన డేటా ప్రకారం ఫిబ్రవరిలో యూరప్‌లో టెస్లా అమ్మకాలు భారీగా పడిపోయాయి. యూరోపియన్ యూనియన్‌లోని 25 దేశాలు, బ్రిటన్, నార్వే, స్విట్జర్లాండ్‌లను కలిపి యూరోపియన్ మార్కెట్‌లో ఫిబ్ర వరిలో టెస్లా అమ్మకాలు 44 శాతం తగ్గాయి. దీంతో కంపెనీ మార్కెట్ వాటా కూడా 9.6శాతానికి పడిపోయి ంది. ఈ నెలలో కంపెనీ కేవలం 16వేల యూనిట్ల కార్లను మాత్రమే విక్రయించగలిగింది. గత ఐదేళ్లలో ఫిబ్రవరి నెలలో ఇదే అత్యల్ప మార్కెట్ వాటా ఇదే కావడం గమనార్హం.సమయంలో ఫోక్స్‌వ్యాగన్ బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఏకంగా 180శాతం మేర పెరిగాయి. కంపెనీ మొత్తం 20వేల కార్లను విక్రయించింది. మరోవైపు బీఎండబ్ల్యూ, దాని అనుబంధ సంస్థ మినీ బ్రాండ్ కలిపి ఫిబ్రవరిలో 19వేల యూనిట్ల కార్లను విక్రయించాయి. యూరప్‌లో చైనా ఎలక్ట్రిక్ కార్ల బ్రాండ్ల అమ్మకాలు కూడా గణనీయంగా పెరిగాయి. బీవైడీ అమ్మకాలు 94 శాతం పెరిగి 4వేల యూని ట్లకు చేరుకోగా, పోల్‌స్టార్ అమ్మకాలు 84 శాతం పెరిగి 2వేల యూనిట్లుగా నమోదయ్యాయి. అలాగే, ఎక్స్‌పెంగ్ వెయ్యి కార్లను, 900 కార్లను విక్రయించాయి.

## స్పోర్ట్స్,అండ్ కల్చరల్ కార్యదర్శిగా న్యాయవాది
# బీమారపు సంపత్ నియామకం

ధర్మారం, తెలంగాణ ముచ్చట్లు :



మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదుల అసోషియేషన్ ఎన్నికలను గురువారం కోర్టు అవరణలో న్యాయ వాదుల సమక్షంలో నిర్వహించగ, న్యాయ వాదుల అసోషియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా బీమారపు సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామాకానికి సహకరించిన న్యాయ వాదులకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

# యువత దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి**

పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు :

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బీసీ యువత ఆన్ లైన్ పోర్టల్ %https:// tgobmmsnew.cgg.gov.in% వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు .యువత మరిన్ని వివరాలకు గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈజీ మనీకోసం.. యువత
# జీవితం నాశనం చేసుకోవద్దు

**- మొగుళ్ళపల్లి ఎస్ఐ అశోక్**

మొగుళ్ళపల్లి, తెలంగాణ ముచ్చట్లు :



ఐపీఎల్ క్రికెట్ సీజన్ మొదలైన వేళ.. సరదా కోసం బెట్టింగ్ కట్టి ఈజీ మనీ కోసం ఆశపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మొగుళ్ళపల్లి ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు. డబ్బుల కోసం అత్యాశపడి బెట్టింగ్ కట్టద్దని, యాప్ ఆన్లైన్ గేమ్ లాడి డబ్బులు పోగొట్టుకొద్దని యువతకి సూచించారు. ఆన్లైన్ గేమ్ ఆడి ఎంతోమంది యువకులు ప్రాణాలు పోగొట్టుకున్నారని అలాంటి గేమ్‌లకి దూరంగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు అవసరాలకు మించి డబ్బు ఇవ్వద్దని, పిల్లల మీద ఓ కన్నేసి చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడిన, యాప్ ఆన్లైన్ గేమ్ ఆడినట్టు తెలిస్తే 1930కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

## నవోదయ పరీక్షలో
# సత్తా చాటున విద్యార్థులు

ధర్మారం తెలంగాణ ముచ్చట్లు

మండల కేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ పాఠశాలలో సంగ రఘువర్మ, బిరెల్లి దన్విత్ అనే విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాదించడం జరిగిందని బ్రిలియంట్ మోడల్ స్కూల్ చైర్మన్ సిరిపురం సత్యనా రాయణ తెలిపారు. సీటు సాదించిన విద్యా ర్థులను అభినందించారు. విద్యా ర్థులుకృషి తో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని అయన కొరారు.

# సమస్యలను పరిష్కరించుకోవాలి

వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :



హైదరాబాద్లో బంజారా హిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ భేటి కానున్నట్టు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి దామోదర్ రాజనర్సింహను మినిస్టర్ క్వార్టర్స్ హైదరాబాద్ ఉదయం 9 గంటలకు చేరుకోవాలన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరు ప్రతి జిల్లా నుంచి ఇద్దరు చొప్పున రాగలరని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు. కావున ఉద్యోగులు బారీగా తరలివచ్చి బేటిని విజయవంతం చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు..


# భద్రాచలం కొత్త డిజైన్స్ రెడీ...

ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :

భద్రాచలం ఆలయ నూతన డిజైన్లు విడుదల అయ్యాయి. ఈ డిజైన్లు ఆకట్టుకునేలా ఉన్నాయని భక్తులు అంటున్నారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి గత బీఆర్ఎస్ సర్కార్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. ఆనంద్‌సాయి కొన్ని డిజైన్లను రూపొందించారు. ఆలయ అభివృద్ధిపై ఈ కొత్త డిజైన్లను ప్రభుత్వం విడుదల చేసింది.మాడ వీధుల విస్తరణ, ఇతర పనులకు ప్రభుత్వం రూ.60 కోట్లను మంజూరు చేసింది. మాడ వీధుల విస్తరణలో భాగంగా ఇళ్లు, భూములను కోల్పోతున్న వారిని రెవెన్యూ, దేవస్థానం అధికారులు గుర్తించగా.. 45 మందికి రూ.34 కోట్లు పరిహారం అందించాల్సి ఉంది.సీతారాముల కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను అధికారులు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, సర్వే వివరాల గురించి సీఎం రేవంత్ ఆరా తీశారు. నష్టపరిహారం విడుదల కావాల్సి ఉందని మంత్రి తుమ్మల చెప్పారు. ఇటీవల భద్రాచలం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి సైతం.. రెండు, మూడు రోజుల్లో భూ నిర్వాసితుల పరిహారం అందుతుందని ప్రకటించారు. మం

# పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలి

**- రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్**
**- 50% కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలి**
**- పెండింగ్ కమిషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**
**- వృద్ధాప్య ఫించన్ దారులు మరణిస్తే కుటుంబంలో మరొకరికి ఫించన్ మంజూరు చేపట్టాలి**
**- స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**
**- సెర్ప్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీ కార్యదర్శి**






పెద్దపల్లి, తెలంగాన ముచ్చట్లు :

సెర్ఫ్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాలపై సెర్ఫ్ సీఈఓ డి.దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తు తం 33శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపిలకు బదిలీ చేయాలని, అదనపు వారి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్‌లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీని పై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోడౌన్లు లేవు గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్ నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూడి ఐడికార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నూతన దరఖాస్తులలో రీన్యూవల్స్‌కు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్‌లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్‌లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వ ర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకొని లబ్దిదారుల వలస వెళ్లినట్లు షిష్టం నమోదు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55 వేల 262 లబ్దిదారుల వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసు కోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సం ఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని , జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్ర స్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించే లా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్‌లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్‌గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెటికోట్ కుట్టడం వంటి ఆర్డర్ తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయిం చారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళల చేపట్టే పెట్రోల్ బంక్‌లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హెూటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించా లని అన్నారు. గ్రామీణ సెల్ఫ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలాల ఎంపిక చేయాలని ,అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్ఆర్ఐటి నుంచి 50లక్షల రూపాయల గ్రాంట్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్‌లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకత వకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్‌లను మహిళా సంఘాలకు కేటాయిం చాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా, 2లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్‌లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపెల్లి జిల్లాలో సుల్తానాబాద్, మంథని రహదారి వద్ద మహి ళా సంఘాలచే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే స్థల ఎంపిక చేసి సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ట్రైనింగ్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేయాలని,లోన్ బీమా,ప్రమాద బీమా క్లెయిమ్స్ తొందరగా పంపించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ఎం. కాళిందిని, అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మీటింగ్.. ఫిక్స్..?

పొలిటికల్ బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :




బీఆర్ఎస్ ప్లీనరీ, సిల్వర్ జూబ్లీ వేడుకలకు సరైన వేదిక కోసం ఆ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే వరంగల్ నగర శివారులోని దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాలను ఆ పార్టీ నాయకులు పరిశీలించగా.. రెండ్రోజుల కిందట మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్ కేసర్ పేరు తెరమీదకు వచ్చింది.రాష్ట్ర రాజధాని, హైదరాబాద్‌కు అతి దగ్గరలో ఉండటం, బహిరంగ సభ కోసం జన సమీకరణకు వీలుంటుందనే ఉద్దేశంతో ఘట్ కేసర్ ఫిక్స్ అయినట్టేనని అంతా భావిస్తుండగా.. తాజాగా ఆ లొకేషన్ మరో చోటుకు షిఫ్ట్ అయినట్లు తెలుస్తోంది. పై మూడు ప్రాంతాలను కాదని, గులాబీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సూచన మేరకు బహిరంగ సభ నిర్వహణకు హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిని సెలెక్ట్ చేసినట్లు చర్చ జరుగుతోందిఈ మేరకు బుధవారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ బాబు, దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి ఎల్కతుర్తి శివారులోని ఓపెన్ ల్యాండ్స్ ను పరిశీలించారు. అక్కడ సువిశాలమైన స్థలం ఉండటంతో దాదాపుగా ఎల్కతుర్తినే ఫైనల్ చేసేందుకు ఇక్కడి నేతలు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. అక్కడ భూములున్న నేతల నుంచి సభ నిర్వహణకు స్థలం ఇచ్చేందుకు అంగీకార పత్రాలు కూడా సేకరిస్తుండటంతో బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలకు ఎల్కతుర్తి వేదిక కానుందనే ప్రచారం జోరందుకుంది.బీఆర్ఎస్ పార్టీ 2001 ఏప్రిల్ 27న ఏర్పడగా.. పార్టీ ఆవిర్భవించి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 2021 నవంబర్ లో దీక్షా దివస్ రోజున వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహణకు గులాబీ నేతలు కసరత్తు చేశారు. అప్పటికీ అధికారంలో ఉండటం, జన సమీకరణ ఈజీగా ఉంటుందనే ఉద్దేశంతో వరంగల్ నగర శివారులోని దేవన్నపేట ప్రాంతాన్ని ఎంపిక చేశారు.అక్కడున్న వ్యవసాయ పొలాలు, ఓపెన్ ల్యాండ్స్, వెంచర్లను చదును చేసి దాదాపు 15 లక్షల మందితో సభ నిర్వహించేందుకు కసరత్తు చేశారు. కానీ అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించడంతో పాటు పార్టీ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుని నిరసనలు చేపట్టారు. అయినా ఎలాగూ అధికారంలో ఉన్నామన్న ధైర్యంతో రైతుల నిరసనలను పట్టించుకోకుండా వారి భూములను బలవంతంగా సాఫ్ చేసేందుకు ప్రయత్నం చేశారు. కానీ చివరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో 15 లక్షల మందితో నిర్వహించాలనుకున్న సభ కాస్త రద్దయ్యింది.ఇప్పుడు పార్టీ 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభకు మరోసారి ప్లాన్ చేశారు. ఇందుకు మొదట వరంగల్ శివారు దేవన్నపేట ప్రాంతాన్నే పరిశీలించారు. కానీ గతంలో ఇక్కడి రైతుల నుంచి వ్యక్తమైన వ్యతిరేకత దృష్ట్యా ఆ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు సమాచారం . అనంతరం వరంగల్ భట్టుపల్లి ప్రాంతాన్ని కూడా చూశారు. కానీ అక్కడ అంత పెద్ద సభ నిర్వహణ సాధ్యం కాదన్న ఉద్దేశంతో భట్టుపల్లిని కూడా క్యాన్సిల్ చేసినట్లు తెలిసింది.దేవన్నపేట, భట్టుపల్లి అనంతరం గులాబీ దళపతి కేసీఆర్ ఘట్ కేసర్ పేరును తెరమీదకు తెచ్చారు. అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించి, సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించారు. దీంతో ఘట్ కేసర్ ఫిక్స్ అయినట్టేనని అంతా అనుకున్నారు. కానీ కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడైన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ బాబు విజ్ఞప్తి మేరకు సభను ఘట్ కేసర్ నుంచి హనుమకొండ జిల్లా ఎల్కతుర్తికి మార్చినట్లు తెలిసింది.ఎల్కతుర్తి హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోనే ఉండటం, ఇక్కడ సభ సక్సెస్ అయితే తనకు కూడా ప్లస్ అవుతుందన్న ఉద్దేశంతో ఎల్కతుర్తిలోనే సభ నిర్వహించేందుకు వొడితెల సతీశ్ బాబు పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు బుధవారం మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ బాబు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, మరికొందరు నేతలు ఎల్కతుర్తి, గోపాలపూర్, చింతలపల్లి పరిసర ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలించారు.ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల జంక్షన్ గా ఉండటం, జన సమీకరణ, బహిరంగ సభకు వచ్చే వాహనాలకు ఎన్హెచ్ 563, ఎన్హెచ్ 765డీజీ రోడ్లతో మెరుగైన రవాణా సదుపాయం ఉంటుందన్న ఉద్దేశంతో దాదాపుగా ఎల్కతుర్తిని ఖరారు చేసినట్లు తెలిసింది.వరంగల్‌లో గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా ఈసారి బీఆర్ఎస్ నేతలు పక్కా ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ బహిరంగ సభకు ఎల్కతుర్తిని ప్రతిపాదించిన గులాబీ నేతలు ఇక్కడ భూములు ఉన్న రైతులు, బీఆర్ఎస్ నేతల నుంచి అంగీకార ఒప్పంద పత్రాలపై సంతకాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు బుధవారం కొంతమంది నుంచి సభ నిర్వహణకు స్థలం ఇచ్చేందుకు అంగీకార సంతకాలు తీసుకున్నారు.కాగా రాష్ట్రంలో బహిరంగ సభ నిర్వహణకు అనువైన ప్రదేశాల కోసం పరిశీలిస్తున్నామని, సభా వేదికను మాజీ సీఎం, గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ ఫైనల్ చేయాల్సి ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కేసీఆర్ నిర్ణయం తరువాతనే అధికారికంగా సభా వేదిక స్థలాన్ని ఖరారు చేసి, ప్రకటిస్తామని చెబుతున్నారు. రాష్ట్రంలో పరిస్థితుల దృష్ట్యా సభను గ్రాండ్ చేయడంపై ఫోకస్ పెట్టిన మాజీ సీఎం కేసీఆర్.. తమ సత్తా చాటేందుకు ఏ ప్రాంతాన్ని బహిరంగ సభకు ఎంపిక చేస్తారో చూడాలి.

# పాపం అధికారులదేనా..?



**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో కొంత కాలం నుండి భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ ఈవోకు అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసినపై అధికారులు వచ్చినప్పుడు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. భద్రాచలం పట్టణంలో బిల్డింగ్ కుప్పకూలి ఏడుగురు మృతికి కారకులైన గ్రామపంచాయతీ ఈఓపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రెడ్‌క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయమని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం గురువారం రెడ్ క్రాస్ భవ నంలో జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్య సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్‌ని రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పూల మొక్క అందించి సత్కరించారు. అనంతరం కలెక్టర్ రెడ్ క్రాస్ ఆవం ణలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనాన్ని పరిశీలించి, రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆదాయం, వ్యయాలను సమీక్షించి, పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ రక్తదాన కార్యక్ర మమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. రెడ్‌క్రాస్ అభివృద్ధికి అన్ని




విధాలా సహకరిస్తానని తెలిపారు.రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్‌ని శాలువా, షీల్డ్‌తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు పెద్ది వెంకట నారాయణ గౌడ్ (వైస్ చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలక వర్గ సభ్యులు), పుల్లూరు వేణు గోపాల్, డా. ఎం. శేషుమాధవ్,శ్రీనివాస్ రావు, సుధాకర్ రెడ్డి, సంధ్యారాణి, జయశ్రీ, రమణ రెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

# నాయిని రాజేందర్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు




**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు :** హన్మకొండ ప్రెస్ క్లబ్‌లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరంగల్ పశ్చిమ నియోజవర్గంలో భూకబ్జాలు అడుగడుగునా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అనుచరులు రంజిత్ రెడ్డి రౌడీలను పెంచి పోశిస్తూ అమాయకులపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారన్నారు. ఇప్పుడు ప్రశాంతంగా ఉన్న వరంగల్ పశ్చిమ నియోజవర్గంను మళ్లీ భూకబ్జాలతో కలుషితం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవగానే నియోజకవర్గంలో భూకబ్జాలకు చరమగీతం పాడే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూడా భూ పంచాయితీలు చేయరాదు అని గోడపత్రాలు కూడా ఉన్నాయి అన్నారు. ఎంతో మంది ప్రజలకు అన్యాయం చేసిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అనుచరుడు రంజిత్ రెడ్డి ఈరోజు బయటకు వచ్చి వాళ్లకి న్యాయం చేయాలని అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దురుద్దేశంతో నాయిని రాజేందర్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే ఎలాంటి భూ వివాదంలో జోక్యం చేసుకోలేదని ఎవరైనా వచ్చినా న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లమని సూచిస్తారని తెలిపారు. జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి విషయంలో ముందుకు దూసుకుపోతుంటే చూసి ఓర్వలేని వినయ్ భాస్కర్ అనుచరులు విష ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తోట పవన్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తడక సుమన్, సైండ్ల శ్రీకాంత్, బొంత సారంగం, వల్లెపు రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు దీపక్ రెడ్డి, కౌటిల్ రెడ్డి, సిరబోయిన సతీష్, సంజయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలు చూడడం ఆనందంగా ఉంది



**చిన్నకోడూరు, తెలంగాణ ముచ్చట్లు :** మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశాలను విఐపి గ్యాలరి నుంచీ లైవ్లో చూడడం జరిగింది అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అజ్జు యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్, చిన్నకోడూరు మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు అరకుల శ్రీకాంత్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల రాజు, నాయకులు జడల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రావుకు వినతి పత్రం



**కుత్బుల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని సర్వేనెంబర్ 305, 307లలో ఉన్న క్వారీలను చదును చేస్తున్న వ్యక్తులపై పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల క్రితం రెవెన్యూ అధికారులు, హైడ్రా అధికారులు అక్రమంగా దంపు చేస్తున్న టిప్పర్లను పట్టుకొని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో అప్పగించి సీజ్ చేసినప్పటికీ భూకబ్జాదారులు ఎటువంటి భయం లేకుండా నెల తిరగక ముందే మళ్లీ రాత్రి కాకుండా, పట్టపగలు రెవెన్యూ కార్యాలయం ఎదురుగ నుంచి టిప్పర్లలో పెద్దపెద్ద బండరాలను తీసుకువచ్చి క్వారీలను పూడుస్తున్నారని, ఆ టిప్పర్లకు బండరాళ్లు పడిపోకుండా ఎటువంటి రక్షణ లేదని ఒకవేళ అనుకోకుండా ఆ బండరాళ్లు కింద పడితే ప్రమాదాలు కూడా ఉన్నదని, అలాంటి వారిపై రెవెన్యూ అధికారులు చుట్టపు చూపుగా చిన్న చిన్న సెక్షన్ల కింద కేసులు పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోదని వెంటనే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సదానంద్, సిపిఐ నాయకులు రవి, సామెల్, ప్రభాకర్, జంబు, కార్తీక్ పాల్గొన్నారు.

# మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం ఇవ్వాలి



**వర్ధన్నపేట, తెలంగాణ ముచ్చట్లు :** మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జన్ను నర్సయ్య అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రములో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హై కమాండ్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్రములో అధిక జనాభా కలిగిన మాదిగ కులానికి మంత్రి వర్గ విస్తరణలో, ప్రాధాన్యత కల్పించాలని కోరారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్,పెద్దపేల్లి మరియు వరంగల్ నియోజక వర్గాలలో మాదిగ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించక పోవడంతో పాటు ఇటీవల ఎమ్మెల్యే కోటా కింద జరిగిన ఏమ్మేల్సీ ఎన్నికలలో కూడా మాదిగలకు అవకాశం కల్పించ లేదనే విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే రాష్ట్ర మంత్రి వర్గంలో మాదిగ కులానికి రెండు మంత్రి పదవులు కేటాయించి సముచిత స్థానం కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు, మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర పోలిటి బ్యూరో సభ్యుడు ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ, ఏమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయాల వివేకానంద,జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్,నాయకులు మరుపట్ల అనిల్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**ఐనవోలు, తెలంగాణ ముచ్చట్లు :**
ఒంటిమామిడి పల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వివిధ రకాల కృత్యాధార బోధనా విధానాలు , సమ్మిళత విద్యా బోధన, సమాజ భాగస్వామ్యంతో అభివృద్ధి పథంలో నడుస్తున్న అనుసరణీయ విధానాలు మండలంలోని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శీనివాస్ రెడ్డి అన్నారు. (ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్) పాఠశాలల జంటీకరణ కార్యక్రమంలో భాగంగా ఒంటిమామిడిపల్లిలో ఆయన మాట్లాడుతూ 2023-24 తొలి దశ పిఎం శ్రీ పాఠశాలల్లో ఎంపికైన నాటి నుండి నేటి వరకు పాఠశాలకు పూర్వ ప్రాథమిక విద్యార్థులకు ఆట వస్తువులు, కృత్యాలు, బోధనాభ్యాసన సామాగ్రి, గణిత సర్కిల్, సైన్స్ సర్కిల్, యూత్ క్లబ్, ఎకో క్లబ్, బాలికలకు స్వయం రక్షణ కార్యక్రమంలో భాగంగా కరాటే శిక్షణ, సైన్స్ ల్యాబ్, ఆట వస్తువులు, చెత్త బుట్టలు, 10 కంప్యూటర్లు, ప్రింటర్, గ్రంథాలయం, కిచెన్ గార్డెన్ తదితర సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రభుత్వం దాదాపు పదిలక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ నిధుల ద్వారా ఇప్పటికే 300 మంది విద్యార్థులను నాగార్జున సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సందర్శించి, క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా సైన్స్ సెంటర్, భద్రకాళి బండ్, వనవిజ్ఞాన్ సందర్శించి, నిట్ వరంగల్‌లో అన్ని రకాల ల్యాబ్‌లు, క్లాస్ రూమ్‌లు లైబ్రరీతో పాటు సీనియర్ ప్రొఫెసర్ల తో భవిష్యత్తు నిర్మాణంపై అవగాహన కల్పించారన్నారు పీఎం శ్రీ ఒంటి మామిడి పల్లి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు,విద్యార్థులకు ప్రత్యేకంగా ఒకరోజు చూపించాలన్న జిల్లా అధికారుల ఆదేశం మేరకు ఈ రోజు మండలంలోని గర్మిళ్లపల్లి, ముల్కలగూడెం, పెరుమాండ్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు 15 మంది ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారి పులి ఆనందం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సకినాబీ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, వైస్






చైర్మన్ గోనె రాజు సభ్యులు తాటికాయల ఆనందం మొహమ్మద్ ఇబ్రహీం కరుణాకర్ రాజు అడ్వైజర్ మొహమ్మద్ రఫీ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# శివాలయం పునర్నిర్మాణానికి విరాళం



**చిట్యాల, తెలంగాణ ముచ్చట్లు :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామం తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ-రత్నాకర్ రెడ్డి నేతృత్వంలో అనతి కాలంలోనే అభివృద్ధి చెందింది. ఈ క్రమంలో గ్రామంలో పురాతనమైన శివాలయం శిథిలావస్థకు చేరడంతో తాజా మాజీ సర్పంచ్ సాయిసుధ భర్త రత్నాకర్ రెడ్డి గ్రామస్తులనంతా ఏకం చేసి..నూతన శివాలయ పునర్నిర్మాణ కమిటీని వేశారు. ఆయన పిలుపు మేరకు గ్రామ ప్రజలంతా ఏకమై శివాలయ పునర్నిర్మాణానికి అత్యధిక మొత్తంలో విరాళాలను ఇస్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కాల్వ సుగుణమ్మ కుమారులు కాల్వ రమేష్ రెడ్డి, కాల్వ సురేష్ రెడ్డి బ్రదర్స్ శివాలయ పునర్నిర్మాణానికి రూ.1,00,116 రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోత్కూరి నరేష్, ప్రధాన కార్యదర్శి సర్వ శరత్ కుమార్, కోశాధికారి మందల రాఘవరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కొక్కుల సారంగం, తీగల నాగరాజు, తిప్పణవేణి రవి, బొమ్మ శంకర్ గౌడ్, అనగాని రాజయ్య, మోత్కూరి రాజు, కాల్వ సమ్మిరెడ్డి, కసిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి, చెక్క నర్సయ్యలు ఆలయ అర్చకులు రఘునందన్ శర్మ పాల్గొన్నారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



**దామెర, తెలంగాణ ముచ్చట్లు :**

ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బిజెపి పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు అన్నారు.మండలంలోని కోగిల్వాయి గ్రామ శివారులోని చంద్రగిరి గుట్టల్లో కొలువైన శ్రీ చెన్నకేశవ స్వామిని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ పార్టీ కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ శ్రీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ప్రజలు వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పొడల మధుకర్, మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, మూల్క ప్రసాద్, పిఎసిఎస్ డైరెక్టర్ మాదారపు రతన్ కుమార్, వీసం రమణారెడ్డి, సూర చందర్,కొట్టే రమేష్, గువ్వ సాంబయ్య, గోల్కొండ రవి, శక్తి కేంద్ర ఇన్చార్జి పెరుక శ్రీను, కొట్టే రాజు, పాల్గొన్నారు.

## నూతక కార్యవర్గం ఎన్నిక

**శాయంపేట, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం(టీఆర్పీఎస్) మండల కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని చేనేత సహకార సొసైటీలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సామల మధుసూదన్ ఇటీవల ఎన్నికకాగా, గౌరవ అధ్యక్షులుగా వావిలాల వేణుగోపాల్ ప్రసాద్, కందగట్ల ప్రకాష్, ఉపాధ్యక్షులుగా బాసని చంద్రమౌళి, గుర్రం అశోక్, ప్రధాన కార్యదర్శి సామల రవీందర్, కోశాధికారిగా రంగు శ్రీధర్, సహాయ కార్యదర్శులు బడుగు రవీందర్, బాసని సదాశివుడు, కార్యనిర్వాహకులు బాసని నాగభూషణం, సోషల్ మీడియా ఇంచార్జిలు బడుగు అశోక్, దాసి శ్రావణ్ కుమార్, ముఖ్య సలహాదారులు పల్నాటి జలేందర్, బాసని లక్ష్మీ నారాయణ, బూర ఈశ్వరయ్య, సామల మల్లయ్య, బాసని కుమారస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర నాయకుడు బాసని చంద్ర ప్రకాష్ వెల్లడించారు.

# సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం ఇవ్వాలి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ లోని 192 వ్యవసాయ మార్కెట్ కమిటీలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతిన సుమారు 1,200 మంది సెక్యూరిటీ గార్డులు గత 30 సంవత్సరాల నుండి (1994) మార్కెట్ యార్డులలో, చెక్పోస్టులలో, కార్యాలయాలల్లో విధులు నిర్వహిస్తున్నారని వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఈలోగా జీవో 814 ప్రకారం మినిమమ్ టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్వీస్ వేతనం రూ.19000 చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కారం కోసం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె. వెంకటేష్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులూ పి సుధాకర్, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం 2016లో పిఆర్సిలో లాస్ట్ గ్రేడ్ సర్వీస్ వేతనం రూ.13,000లు చెల్లించాల్సి ఉండగా రూ. 12,000లు మాత్రమే చెల్లించింది. దీంతో సెక్యూరిటీ గార్డులకు తీవ్ర అన్యాయం జరిగింది. రెండవ పిఆర్సిలో మినిమమ్ టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్వీస్ మినిమం బేసిక్ రూ.19,000లు చెల్లించా ల్సి ఉండగా 30శాతం పిఆర్సి పేరుతో రూ. 12,000లపై



30శాతంతో రూ.3,600లు కలిపి రూ.15, 600లు చేసి రెండోసారి తీవ్ర అన్యాయం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని అగ్రికల్చర్ మార్కెటింగ్ అండ్ కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ద్వారా జిఓఆరి నెం: 814 తేది: 7/6/2013 మినిమమ్ టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్వీస్ (అటెండర్, వాచ్మెన్) వేతనాలు ఇచ్చారు. రూ.6,700లు చెల్లించాలని జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం వేతనాలు పొందారన్నారు. పెరిగిన ధరలకునుగుణంగా సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం రూ. 26, 000లుగా నిర్ణయించాలి. ఈలోగా జీవో 814 ప్రకారం టైం స్కేల్ లాస్ట్ గ్రేడ్ సర్వీస్ వేతనం రూ.19,000లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకైనా సెక్యూరిటీ గార్డుల బతుకులు బాగుపడుతాయాను కుంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్న చందంగా వుంది. ఈ సంవత్సర కాలంలో సమస్యల పరిష్కారం చేయాలని, మంత్రులకు, అధికారులకు అనేక ధరఖాస్తులు ఇచ్చిన్నప్పటికీ అతీగతీలేదు. థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా పని చేయడం వలన వచ్చే వేతనాలు ప్రతినెలా సక్రమంగా రావడం లేదు. ఏజెన్సీలు ఇపిఎఫ్ సరిగ్గా చెల్లించపోవడం, సంవత్సరంలో ప్రతినెలా సక్రమంగా చెల్లింపులు లేకపోవడం వలన వడ్డీ సరిగా జమకాక పిఎఫ్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇఎస్ఐ కూడా సక్రమంగా ఏజెన్సీలు చెల్లించకపోవడంలో సెక్యూరిటీ గార్డులు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య సౌకర్యాలు అందక ఇబ్బందు పడుతున్నారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, నేరుగా మార్కెట్ కమిటీల నుండే వేతనాలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ చెల్లించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్కడి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సాధారణ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షలు ఎక్స్గ్రేషియో, మహిళలకు 180 రోజుల ప్రసూతి సెలవులు ఇచ్చి వేతనం జీ.వో. ఎంఎస్ నెం: 25 ద్వారా చెల్లిస్తున్నది. అదే పద్ధతిలో తెలంగాణ పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులైన సెక్యూరిటీ గార్డులకు కూడా చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి వెంకన్న, కార్యదర్శులు వై రామాంజయ్య, జి. వెంకట స్వామి, సుధారసం రమేష్, రాష్ట్ర నాయకులు ఎండి యాకుబ్ అలీ, ఎం రవీందర్, చందా సతీష్, జె. శోభారాణి, బోట్ల వెంకటేష్, అభిషేక్, బి. శ్రీనివాస్, ప్రవీణ్,కె. అశోక్, జె. నరేష్, ఏ. నర్సోజి, ఎన్ చంద్రయ్య లతోపాటు వివిధ మార్కెట్ల సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి




**భద్రాద్రి ప్రతినిధి,తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ప్రజల కోరిక మేరకు రేషన్ షాపుల్లో ఉగాది నుండి సన్నబియ్యం అందిస్తున్నందున ప్రభుత్వ నిర్ణయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ... రేషన్ డీలర్లు తమకు గౌరవవేతనం రూ 5000 అందించి, రూ. 300 కమీషన్ పెంచే ప్రతిపాదనను అమలుపరచి, రాష్ట్రంలోని 17200 రేషన్ డీలర్లను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు అధ్వర్యంలో పౌర సరఫరాల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి మెమొరాండం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పినట్లు తెలిపారు.అదే విదంగా రాష్ట్ర రవాణా బి.సి శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్కి, ఫ్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కి మినిష్టర్ క్వార్టర్స్లో మెమొరాండం అందజేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ శాసన సభ్యులు నాయిని రాజేందర్, సిపిఐ శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావుకు డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవెళ్లాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల హన్మాండ్లు, వరంగల్ జిల్లా అధ్యక్షులు దారావత్ మోహన్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలగాని మోహన్, తోట సమ్మయ్య, గుల్లపెల్లి ఉమేందర్ గౌడ్, డబ్బు వెంకట్ రెడ్డి, చెట్టుపెల్లి దామోదర్, మంద భారతి రామచంద్రం, పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు ముస్లింలందరూ తరలి రావాలి



**సిద్ధిపేట, తెలంగాణ ముచ్చట్లు :** సిద్ధిపేట పట్టణంలోని గద్ద బొమ్మ వద్ద ఉన్న మసీదు ఈద్గా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల మార్చి 28 రోజున ఇఫ్తార్ విందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో పట్టణంలోని ఈద్గా వద్ద ఇఫ్తార్ విందు కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఇఫ్తార్ విందుకు సిద్ధిపేట పట్టణంలోని ముస్లింలందరూ తరలి రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింల అభివృద్ధి జరుగుతుందనీ అన్నారు. ఇఫ్తార్ విందుకు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరు అవుతారని అన్నారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులంతా ఆనంద ఉత్సవాల మధ్య పండగ జరుపుకోవాలని అన్నారు. ముస్లింలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఆ రోజున మంత్రుల దృష్టికి తీసుకురావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రియాజ్ పూజలా గోపి కృష్ణ ముద్ధమ్ లక్ష్మి మజర్ మాలిక్ చందా పాష్ షాబుద్దిన్ గయాజుద్దీన్ వహాబ్ రషద్ అర్షద్ అజ్మత్ చోటా అజ్మత్ మున్న ఇమ్రాన్ అలీ ఖాజా పాషా బాబ్బు కవిత,సన, జనార్దన్ సాంబమూర్తి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు:** యువత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువత సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులపై వివక్ష చూపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువత అభివృద్ధి చెందాలని రాజీవ్ వికాసం పథకం ప్రవేశపెట్టారని ప్రతి నిరుద్యోగికి న్యాయం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.తక్కువ సమయంలో అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, ఈ కార్యక్రమంలో వడ్డెపల్లి వేణు, రాజ్ కుమార్, రమేష్, శ్రీశైలం, సంతోష్, తదితరులు ఉన్నారు.



# బీసీలపైన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** విద్యా, ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కూడా 42 శాతం వర్తింపచేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లుగానే..మంత్రివర్గ విస్తరణలో సైతం బీసీల జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులను కేటాయించాలన్నారు. కాంగ్రె స్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో బీసీలు 56 శాతం ఉంటే..బీసీలకు గత మంత్రివర్గ విస్తరణలో ఇద్దరికి మాత్రమే అవకాశం కల్పించి, 5శాతం ఉన్న రెడ్లకు మాత్రం నలుగురికి అవకాశం కల్పించారన్నారు. ప్రస్తుతం చేపట్టబోయే నాలుగు మంత్రివర్గ విస్తరణలో మళ్లీ రెడ్లకు రెండు, బీసీలకు కేవలం ఒక్కటి మాత్రమే కేటాయిస్తామని లీకులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని వేణుగోపాల్ గౌడ్ ప్రశ్నించారు. త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ముగ్గురికి అవకాశం కల్పించి బీసీలపైన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులు చదువుతో పాటు ప్రతిభను బయటికి తీయాలి

**సిద్ధిపేట, తెలంగాణ ముచ్చట్లు :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో జిడిఆర్ హైస్కూల్ విద్యార్థులు ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ట్ కాంపిటీషన్లో ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందుకున్నారు. జిడిఆర్ హైస్కూల్ వ్యవస్థాపకులు నరసింహారెడ్డి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ట్ టీచర్స్ మాధవి, సావిత మాట్లాడుతూ ఫిబ్రవరి 3న రంగోత్సవ కాంపిటీషన్లో 69 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కాలేజ్ మేకింగ్, కార్టూన్ మేకింగ్, తంబు ప్రింటింగ్, టాటో మేకింగ్, స్కెచ్చింగ్, కారికేచర్ పోటీలను నిర్వహించారని అన్నారు. జిడిఆర్ స్కూల్ నుండి ఏడుగురు విద్యార్థులు గెలుపొందారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగున్న ప్రతిభను బయటికి తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మామను కొట్టిన కోడలికి మూడేళ్ల జైలు

**శాయంపేట, తెలంగాణ ముచ్చట్లు:** భూమి విషయంలో వృద్ధాప్యంలో ఉన్న మామను కొట్టిన కోడలుకు 3 సంవత్సరాల సాధారణ జైలు, శిక్ష మరియు 5 వేల రూపాయల జరిమానా విధించారు. గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన పోతు లత భూమి తగాదా విషయంలో గొడవపడి పోతు రాములు అనే వృద్ధుడిని గూనపెంకతో కొట్టి గాయపరచగా శాయంపేట పోలీస్ స్టేషన్లో 2019 సంవత్సరంలో పోతు లత పై కేసు నమోదు కాగా విచారణ జరిపి పోలీసులు ఛార్జ్ షీట్ ఫైల్ చేసి పరకాల కోర్ట్కి పంపారు. పరకాల మేజిస్ట్రేట్ లింగంశాలిని సాక్షాలను విచారించిన పోతులతకు 3సంవత్సరాల సాధారణ కారాగారా శిక్ష, 5 వేల రూపాయల జరిమాన విధించారు. కేసు విచారించడంలో సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితురాలికి శిక్ష పడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించిన కోర్ట్ కానిస్టేబుల్ కే సతీష్ను పరకాల ఏసీపీ. సతీష్ బాబు,సీఐ రంజిత్ రావు, శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్లు అభినందించారు.

## ఏప్రిల్ 20న సర్వసభ్య సమావేశం

**హన్మకొండ, తెలంగాణముచ్చట్లు :**

ఎస్సార్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశాన్ని ఏప్రిల్ 20న నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు పోలాడి రంగారావు, ప్రధాన కార్యదర్శి వేముల అనంత రెడ్డి, ఉపాధ్యక్షుడు డి.సంజీవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యుల సంక్షేమం కోసం టీఎంసీ/ వరంగల్/ డీసీవో/2019/141, తేది 26-09-2019న సొసైటీని ఏర్పాటు చేసినప్పటికీ అప్పటి పాలక వర్గం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడడంతో పాటు కనీసం సర్వ సభ్యసమావేశాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. సొసైటీ పేరున ఇప్పటికీ బ్యాంక్ అకౌంట్ తీయకపోవడం, ఫోర్జరీ సంతకాలతో మెంబర్షిప్ చేయడం, భూమి అమ్మిన డబ్బులను బ్యాంకులో జమ చేయకపోవడాన్ని దుయ్య బట్టారు. దీంతో సొసైటీ పాలకవ ర్గంపై అనుమానాలు వచ్చి పోలీసులను ఆశ్రయించగా వారిపై అక్టోబర్ 6, 2023న కేసు నెంబర్ 567/2023 నమోదు చేశారన్నారు. దీంతో సొసైటీ సభ్యులందరికీ జవాబుదారీగా ఉండాలన్న సంకల్పంతో ముగ్గిరితో ఒక తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోనే ఏప్రిల్ 20న ఉదయం 10.30 గంటలకు పోతూరి ప్రతాప్ రెడ్డి, ఇంటి నెంబర్ 1-7-492, రెవెన్యూ కాలనీ, సుబేదారిలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో ఎస్సార్ సొసైటీ సభ్యులందరూ పాల్గొని తమ అభిప్రాయాలను కమిటీతో పంచుకోవాలని సూచించారు. అదే విధంగా గత కమిటీ చేసిన అనేక అవినీతి అక్రమాలపై కూడా ఈ సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రకటించారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in